మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 41 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## కేజ్రీవాల్,కవితలకు కస్టడీ పొడగింపు

- మరో 14 రోజుల రిమాండ్ - కవిత కేసుపై నేడు మరోసారి విచారణ





న్యూఢిల్లీ (ప్రజా మంటలు): ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఈ కేసులో

మిగతా 2లో..



## అన్నదాతపై 'అకాల' పిడుగు

- భారీగా నష్టపోయిన రైతులు

హైదరాబాద్ (ప్రజా మంటలు): అకాల వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాలు మరోసారి రైతులను నట్టేట ముంచాయి. చేతికొచ్చిన పంటను నేలపాలు చేశాయి. వడగండ్లు, ఈదురుగాలులతో కురిసిన వానలు తీరని నష్టాన్ని మిగిల్చాయి. కోతకొచ్చిన మక్క, వరి చేన్లు నేలకొరిగి పోగా.. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న వడ్లు తడిసిపోయాయి. వాన నీటిలో కొట్టుకు పోయాయి. పక్వానికొచ్చిన మామిడి కాయలన్నీ రాలిపోయాయి. చేతికొచ్చిన పంట నీటిపాలు కావడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట్ జిల్లాలో రైతులు భారీగా నష్టపోయారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట అకాల వర్షాలకు ఆగమవుతుండడంతో లబోదిబోమని

మిగతా 2లో..

# రుణమాఫీ చేసే బాధ్యత నాది

## పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తే భారాసను రద్దు చేస్తారా?

- హరీశ్‌కు రేవంత్ సవాల్
- కేసీఆర్ చేసిన రుణమాఫీ బ్యాంకుల వడ్డీకట్టడానికే సరిపోలేదు
- బీజేపీ,బీఆర్ఎస్ గెలుపు కోసం కుట్రలు పన్నుతున్నాయి
- 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగింది
- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకున్న అరుణమ్మ
- కొడంగల్, నారాయణపేట ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి



కొడంగల్, నారాయణపేట (ప్రజా మంటలు): "కేసీఆర్ చేసిన అప్పులకు మేం రూ. 24వేల కోట్లు వడ్డీ కట్టాం. రూ. 2లక్షల రుణమాఫీ చేస్తానని నేను హామీ ఇచ్చా. ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేస్తా. నేను రుణమాఫీ చేసిన వెంటనే కేసీఆర్ భారాసను రద్దు చేస్తారా?ఏ రైతూ అధైర్య పడాల్సిన అవసరం లేదు. రైతులను బ్యాంకులు ఇబ్బంది పెట్టొద్దు. రుణమాఫీ చేసే బాధ్యత నాది. కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలి. భాజపా నేతలు దేవుడిని రోడ్లపైకి తెస్తున్నారు. దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలి. మోదీ ఏ హామీని నెరవేర్చలేదు" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. నారాయణపేట జిల్లా మద్దూరులో పార్టీ కార్యకర్తలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొడంగల్ బిడ్డకు కాంగ్రెస్ సీఎం, పీసీసీ పదవిని ఇచ్చిందన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఐదింటిని 100 రోజుల్లోనే అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

మిగతా 2లో..



## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

- 30న టెన్త్ ఫలితాలు
- తెలంగాణ విద్యాశాఖ వెల్లడి

హైదరాబాద్ (ప్రజా మంటలు): తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాలను ఈ నెల 30న మంగళవారం విడుదల చేయనున్నారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేస్తారు. ఈ మేరకు ఎస్ఎస్ సీ బోర్డు అధికారికంగా ప్రకటించింది. తెలంగాణలో పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకూ జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది బాలురు కాగా.. 2,50,433 మంది బాలికలు. ఏప్రిల్ 3 నుంచి జవాబు పత్రాల స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియ మొదలైంది. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తైంది. రాష్ట్రంలో 11 జిల్లాల్లోని

మిగతా 2లో..

## నేటినుంచి కేసీఆర్ బస్సుయాత్ర

హైదరాబాద్ (ప్రజా మంటలు): బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే బస్సు యాత్ర బుధవారం ప్రారంభం కానున్నది. ఈ నేపథ్యంలో కేసీఆర్ యాత్ర కొనసాగించబోయే బస్సుకు తెలంగాణ భవన్‌లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో గులాబీ శ్రేణులు పాల్గొన్నారు. బుధవారం 24 నుంచి వరుసగా 17 రోజుల పాటు సాగే ఈ యాత్రకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో పార్టీ అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నది. మే నెల 10 వరకు ఈ బస్సు యాత్ర కొనసాగుతుంది.

మిగతా 3లో..





## మతం పేరుతో బీజేపీ రాజకీయం చేయడం సిగ్గుచేటు

- ఓట్లు దండుకోవడానికి ప్రయత్నిస్తున్న ఆపార్టీకి బుద్ధి చెప్పాలి
- కాంగ్రెస్ ప్రభుత్వానివి మోసపు హామీలు : కేటీఆర్

హైదరాబాద్ (ప్రజా మంటలు): భారాసకు 8 నుంచి 10 సీట్లు ఇస్తే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం మనం చెప్పినట్లే వింటుందని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉండే ఎవరైనా మన వద్దకు రావాలంటే భారాసకు ఎక్కువ సీట్లు కావాలన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పారిపోయే పిరికిపందలకు తప్పకుండా బుద్ధి చెప్పాలని పార్టీ శ్రేణులను కోరారు.తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన రంజిత్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని రాజేంద్ర నగర్‌లో జరిగిన రోడ్ షోలో కేటీఆర్ ప్రసంగించారు."బలహీన వర్గాలను ఒక్కటి చేసిన

మిగతా 2లో..

## మానేరు వాగు పై కుప్పకూలిన వంతెన

- నిర్మాణదశలోనే కూలిపోయిన వారధి
- అర్ధరాత్రి సమయం కావడంతో తప్పిన ప్రాణనష్టం
- నాణ్యత లోపం వల్లే కూలింది
- కాళేశ్వరంపై కాంగ్రెస్ రాద్ధాతం చేస్తుందంటున్నారు
- మరీ దీనిపై ఇప్పుడేమంటారు?
- ఘటనపై విచారణకు ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు

ముత్తారం(జనంసాక్షి): పెద్దపల్లి జిల్లాలో మానేరు వాగుపై నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోయింది. ముత్తారం మండలం ఓడేడు పరిధిలో సోమవారం అర్ధరాత్రి

మిగతా 3లో..



# ఉత్తర భారతాన పట్టు తప్పుతున్న బిజేపి చాణక్యం ?


మొదటి దశ ఎన్నికలు ముగిసిన వెంటనే బిజేపికి అందిన సమాచారంతో , బిజేపి నాయకులలో అలజడి మొదలైనట్లు హిందీ రాష్ట్రాల నుండి వస్తున్న వార్తలు చేఉతున్నాయి. అందుకే మోడి కాంగ్రెస్ ను ముస్లింలకు లబ్ది చేకూర్చే పార్టీల అభివర్ణిస్తూ, విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తున్నట్లు భావిస్తున్నారు. రాజస్తాన్ సభలో మోడి చేసిన విద్వేష పోర్టియా ప్రసంగం పట్ల దేశ వ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తం కావడంతో, రెండు రోజులకే అలీగడ్హ్ సభలో హజ్ యాత్రికులకు లబ్ది చేకూరుస్తున్నట్లు చెప్పుకొన్నారు. రాజస్తాన్ లో చెప్పిన కాంగ్రెస్ మేనిఫెస్టో, ఉత్తర ప్రదేశ్ లో వర్తించాదా లేక అక్కడి ప్రజలు, ఇక్కడి ప్రజలు వేరా అని చర్చించుకొంటూన్నారు.

- అధికారానికి దూరం అవుతామనే మోడి భయమా?
- మొదటి దశలో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు ఎన్నికలకు దూరంగా ఉన్నారా ?
- బీహార్, ఉత్తర ప్రదేశ్ లో ఎందుకు బిజేపి నాయకులు పార్టీని విడుతున్నారు?
- మళ్ళీ ఎందుకు ముస్లింల ప్రస్తావన ?
- హజ్ యాత్రికులకు ఎందుకు మరిన్ని సౌకర్యాలు ?
- ఎక్కువ హజ్ వీసాల కొరకు మోడి ప్రయత్నం ?
- రాజస్తాన్ లో ముస్లింలపై ద్వేషం - అలీగఢ్ ముస్లింలపై ప్రేమ ?
- ప్రధాని ద్వంద నీతికి, అధికార దాహానికి ప్రతీకా?
- బిజేపికి - ఆర్ ఎస్ ఎస్ నాయకత్వంతో దూరం పెరుగుతుందా?
- సబ్ కా సాత్ - సబ్ కా సాత్ లో ముస్లింలు లేరా?
- మొదటి దశలో తగ్గిన పోలింగ్ బిజేపికి వ్యతిరేకమా?



(మోడి ప్రసంగ ప్రభావం, బిజేపి భయానికి నిదర్శనమా .. పూర్తి విశ్లేషణ 3 వ పేజీలో)

## ప్రజా నాడి



# రుణమాఫీ చేసే బాధ్యత నాది

పదేళ్లు అధికారంలో ఉన్నా..కేసీఆర్ మాత్రం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. ఆయన చేసిన రైతు రుణమాఫీ బ్యాంకుల వడ్డీకే సరిపోలేదని విమర్శించారు.

**కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ముఖ్యమంత్రినయ్యా**

శత్రువు చేతిలో డీకే అరుణ కత్తిలా మారారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానన్నారు. 33 వేల ఓట్ల మెజార్టీతో తనని గెలిపించారని తాను నామినేషన్ వేశాక ఒక్కసారి కూడా కొడంగల్ రాలేదని తెలిపారు. అయినా కొడంగల్ ప్రజలు తనని గుండెల్లో పెట్టుకుని చూశారని సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటనలో పేర్కొన్నారు. కేసీఆర్‌లా తాను ఫామ్ హౌస్‌కు పరిమితమవ్వలేదని రోజుకు 18 గంటలు కష్టపడుతున్నాని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాలేదని కానీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి 5 సార్లు వచ్చానని అన్నారు. బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగిందన్నారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌లో ఎలాంటి పురోగతి లేదని చెప్పారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే కొడంగల్‌కు 5 వేల కోట్ల రూపాయల నిధుల తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 4 వేల కోట్ల రూపాయలతో మక్తల్-నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చామని.. దీంతో లక్షా 30 వేల ఎకరాలకు నీటిని ఇస్తామని అన్నారు. కృష్ణా జలాలను అడ్డుకున్నది డీకే అరుణ అని ఫైర్ అయ్యారు. పాలమూరు అభివృద్ధిని అడ్డుకుంది డీకే అరుణ అని అన్నారు. తనకు డీకే అరుణపై కోపం లేదని తెలిపారు. శత్రువు చేతిలో సురకత్తిపై డీకే అరుణ పాలమూరు కడుపును పొడుస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లు నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు తేలేదని సీఎం రేవంత్ రెడ్డి డీకే అరుణపై విమర్శల వర్షం గుప్పించారు. పాలమూరు మీద సవతి ప్రేమ చూపించిన కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కమీషన్ల కోసం వాడుకున్నారని ఫైర్ అయ్యారు. ఐదేళ్లు తనకు అండగా ఉండండి వందేళ్ల అభివృద్ధి చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇప్పటికే 5 గ్యారంటీలను అమలు చేశామని.. పంద్రాగస్టులోపు రైతురుణ మాఫీ చేస్తామని తెలిపారు. తాను బాధ్యత తీసుకున్న రోజు రూ. 3900 కోట్ల లోటు బడ్జెట్ ఉందని 5 నెలల్లో రూ. 26 వేల కోట్లు అప్పు కట్టానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉంటే ఆదుకున్నామని తెలిపారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేసుకుంటారా అని సీఎం రేవంత్ రెడ్డి హరీశ్ రావుకు సవాల్ విసిరారు.కొడంగల్‌ను దొంగదెబ్బ తీసేందుకు బీజేపీ బీఆర్ఎస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. ఆనాడు మంత్రిగా ఉన్న అరుణ.. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకున్నారని మండిపడ్డారు. తాను సీఎంను.. తనకు పాలమూరులో శత్రువులు.. ప్రత్యర్థులు ఎవ్వరూ లేరని చెప్పుకొచ్చారు. లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్, బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారు. ప్రత్యర్థి పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. మంగళవారం నాడు నారాయణ పేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ క్యాడర్‌కు పార్లమెంట్ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు 7 వేల మెజార్టీతో తనను గెలిపించి ఎమ్మెల్యే చేశారని.. నేడు 30 వేల మెజార్టీతో సీఎంగా చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ మనపై ప్రేమతో సీఎం పదవి ఇచ్చారని.. టీపీసీసీ చీఫ్ పదవి ఏకకాలంలో ఇచ్చారని తెలిపారు. చేయిచాపి అడిగే స్థాయి నుంచి.. ఇప్పుడు రాష్ట్రంలో ఏది కావాలన్నా ఇచ్చే స్థాయికి ఈ కొడంగల్ ఎదిగిందని ఉద్ఘాటించారు. బీజేపీ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణపై రేవంత్ పంచుల వర్షం కురిపించారు. 'నరేంద్ర మోదీ కత్తి.. పాలమూరు కడుపులో పొడిచేందుకు ప్రయత్నిస్తోంది. ఆమె తో నాకు పోటీ లేదు. మీ సొంత ఊరిలోనే మీ పార్టీ డిపాజిట్ కోల్పోయింది.. మీకు నాకు ఏం పోటీ' అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# కేజ్రీవాల్,కవితలకు కస్టడీ పొడగింపు

**- మరో 14 రోజుల రిమాండ్ - కవిత కేసుపై నేడు మరోసారి విచారణ**

ఇద్దరికీ మరో 14 రోజుల పాటు కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మే 7న ఈ నేతలిద్దరినీ కోర్టు ఎదుట హాజరుపరచాలని న్యాయమూర్తి ఆదేశించారు. 2021-22 నాటి ఢిల్లీ మద్యం విధానంలో అవకతవకలు జరిగాయంటూ గత నెలలో ఈడీ అధికారులు కవిత, కేజ్రీవాల్‌ను వేర్వేరు తేదీల్లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కస్టడీ ముగిసిన తర్వాత వీరిద్దరూ తిహాడ్ జైలులోనే ఉంటున్నారు. మరోవైపు, ఇటీవల సీబీఐ కవితను తన కస్టడీకి తీసుకొని విచారించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. కవిత బెయిల్ పిటిషన్‌పైనా ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈడీ తరఫున జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కవితకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. కవిత అరెస్టు చట్టబద్ధంగానే జరిగిందని, సెక్షన్ 19కి అనుగుణంగా జరిగినట్లు ఈడీ తరఫు న్యాయవాది వివరించారు. కవితను అరెస్టు చేయవద్దని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వలేదు. 2023 సెప్టెంబర్ 26న ఈడీ తదుపరి 10 రోజులు సమన్లు ఇవ్వబోమని అండర్ టేకింగ్ ఇచ్చింది. మార్చి 15న సాయంత్రం 5.20 గంటలకు ఆమెను అరెస్టు చేశాం. తనపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను మార్చి 19న ఆమె ఉపసంహరించుకున్నారు. కవితకు వ్యతిరేకంగా శరత్‌చంద్రారెడ్డి, బుచ్చిబాబు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాఘవ వాంగ్మూలాలు ఇచ్చారు. కవితను సూర్యాస్తమయం లోపే అదుపులోకి తీసుకున్నాం. కవిత అరెస్టు సాయంత్రం 5.20గంటలకు జరిగింది.కవిత అరెస్టు రోజు హైదరాబాద్‌లో సూర్యాస్తమయం సాయంత్రం 6.26గంటలకు అయ్యింది. ఇండోస్పిరిట్స్ కంపెనీలో కవిత బినామీగా అరుణ్ పి÷-లళై ఉన్నారు. అరెస్టుకు గల కారణాలు చెప్పి కవిత సంతకం తీసుకున్నాం. అరెస్టు చేసిన 24గంటల్లో కోర్టులో హాజరుపరిచాం. సౌత్‌గ్రూప్‌లోని ఇతర వ్యక్తులకు ప్రేమ్ మండూరి బినామీగా ఉన్నారు' అని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై సుదీర్ఘ వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. దీంతో తదుపరి విచారణను కోర్టు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది. ఈడీ వాదనలు పూర్తయిన తర్వాత కవిత తరఫు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా పెనుసంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత .. ఇప్పట్లో జైలునుంచి బయటికి వచ్చే పరిస్థితులు మాత్రం అస్సలు కనిపించట్లేదు. జైలు నుంచి బయటికి రావడానికి బెయిల్ కోసం కవిత చేస్తున్న విశ్వప్రయత్నాలన్నీ విఫలం అవుతున్నాయ్.! ఎందుకంటే.. ఈ కేసులో కవిత పాత్ర కీలకంగా ఉందని.. ఈడీ, సీబీఐ బలమైన ఆధారాలు చూపిస్తుండటంతో కోర్టుల్లో వరుస షాక్‌లు తగులుతున్నాయి. మంగళవారం నాటితో సీబీఐ, ఈడీ కస్టడీ ముగియడంతో.. ప్రత్యేక కోర్టు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచి.. మరో 14 రోజులు కస్టడీకి ఇవ్వాలని దర్యాప్తు సంస్థలు కోరగా కోర్టు అనుమతిచ్చింది. మే-7 తారీఖు వరకు కవిత కస్టడీలోనే ఉండనున్నారు. కోర్టు ఆదేశాల మేరకు కవితను మళ్లీ తీహార్ జైలుకు సీబీఐ అధికారులు తరలించారు. కాగా.. ఈసారి కవిత విషయంలో ఎలాంటి కొత్త విషయాలను ఈడీ, సీబీఐ అధికారులు జతచేయలేదు. మరోవైపు.. కవిత కస్టడీ అవసరం లేదంటూ ఆమె తరపు లాయర్ వాదించినప్పటికీ.. సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, కేసు విచారణ పురోగతిపై ప్రభావం ఉంటుందని కాబట్టి మళ్లీ కస్టడీకి ఇవ్వాలని ఈడీ న్యాయవాది కోరారు. ఈ వాదనల అనంతరం కేసు దర్యాప్తు పురోగతిని ఈడీ అధికారులు కోర్టుకు అందజేశారు. 60 రోజుల్లో కవిత అరెస్ట్‌పై త్వరలోనే చార్జిషీట్ సమర్పిస్తామని కోర్టుకు ఈడీ తెలిపింది. సాక్ష్యాలను తారుమారు చేస్తారని అరెస్ట్ చేసిన రోజునుంచి ఆరోపిస్తున్నారన్న విషయాన్ని మరోసారి కవిత లాయర్ కోర్టుకు వివరించారు. ఈడీ, సీబీఐ అధికారులు చెప్పినవే చెబుతూ చెబుతున్నారని.. కొత్త చెప్పిందేమీ లేదని కవిత లాయర్ న్యాయ మూర్తికి చెప్పారు. ఇలా ఇరువురి వాదనలు విన్న తర్వాత కవితను కస్టడీ ఇవ్వడం జరిగింది. కవిత తరపున న్యాయవాది నితేష్ రానా వాదనలు వినిపించగా... ఈడీ తరపున లాయర్ జోయబ్ హుస్సేన్ వినిపించారు. ఈడీ వాదనల అనంతరం ఈ కేసుపై విచారణను కోర్టు బుధవారం వాయిదా వేసింది. రేపు కూడా వాదనలు కొనసాగనున్నాయి. ఈడీ వాదనల అనంతరం కవిత తరపు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు. కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ ఉపసంహరించుకున్నారంటేనే అర్థం అవుతుంది.. అరెస్ట్ చట్ట విరుద్ధంగా జరిగిందని. కవితకు వ్యతిరేకంగా శరత్, మాగుంట, శ్రీనివాసులు రెడ్డి రాఘవ,బుచ్చిబాబు వాంగ్మూలాలు ఇచ్చారు. మాగుంట శ్రీనివాస్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా కవితను అరెస్ట్ చేశాము. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరుణ్ పిళ్ళై కవిత బినామీగా వ్యవహరించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇవ్వొద్దు. అరెస్ట్‌కు గల కారణాలపై కవిత సంతకం తీసుకున్నాం. గంటల్లో కవితను కోర్టు ముందు హాజరుపరిచాం. కవితను అరెస్ట్ చేయమని ఎలాంటి అండర్ టేకింగ్ ఇవ్వలేదు. కవిత అరెస్ట్ సందర్భంగా ట్రాన్సిట్ ఆర్డర్ అవసరం లేదు. ఈడీ జాతీయ దర్యాప్తు సంస్థ దీనికి దేశమంతా పరిధి ఉంది. పీఎంఎల్ఏ చట్టం కనుక అరెస్ట్‌కు ట్రాన్సిట్ రిమాండ్ అవసరం లేదు. ఇండో స్పిరిట్స్ కంపెనీలో కవిత బినామిగా అరుణ్ పిళ్ళై ఉన్నారు. ఇండో స్పిరిట్స్‌లో కవితకు 32 శాతం వాటా ఉంది. సౌత్ గ్రూప్‌లోని ఇతర వ్యక్తులకు ప్రేమ్ మండూరి బినామిగా ఉన్నారు. దినేష్ అరోరా విచారణ సందర్భంగా అనేక అంశాలను వెల్లడించారు. బుచ్చిబాబు ఫోన్‌లో ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించిన కీలక సమాచారం లభించింది' అంటూ ఈడీ తరపు లాయర్ జోయబ్ హుస్సేన్ కోర్టుకు తెలిపారు.

# మతం పేరుతో బీజేపీ రాజకీయం చేయడం సిగ్గుచేటు

బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్. ఆ వర్గాలకు సీట్లు ఇస్తే గెలవరన్న అపవాదు ఉంది. అది తప్పని నిరూపించాలి. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో మొదటిసారి బీసీ అభ్యర్థి బరిలో ఉన్నారు. కాసానిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. మోదీ, ఎన్డీయే కూటమికి 400 కాదు..200 సీట్లు కూడా వచ్చేలా లేవు. కాంగ్రెస్ పార్టీకి కూడా 100 నుంచి 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదు. అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నిలదీయాలి. రైతుల దగ్గరకు వెళ్లి రూ.2లక్షల రుణమాఫీ హామీ నెరవేరిందా అని అడగాలి. కేసీఆర్ అభివృద్ధి చేసిన పదేళ్ల పాలన ఒకవైపు.. కాంగ్రెస్ 100 రోజుల అబద్ధాల పాలన మరో వైపు. భాజపా పదేళ్లలో ఏం చేసిందో చెప్పి ఓటు అడగమంటే చెప్పేందుకు ఒక్కటీ లేదు" అని కేటీఆర్ విమర్శించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వానివి మోసపు హామీలు**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసానికి యత్నిస్తుందని ఆయన తెలిపారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు గానూ 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు 220 సీట్లు, యూపీఏ 150 సీట్లు దాటే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు కట్టబెడితే.. అటు ఎన్డీఏ, ఇటు యూపీఏ ఇద్దరూ కేసీఆర్ వద్దకు వచ్చి దండం పెడుతారు. తెలంగాణకు ఏం కావాలంటే అది చేస్తాం.. మాకు మద్దతివ్వండి అనే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఈ ఎన్నికల్లో గులాబీ శ్రేణులు గట్టిగా పోరాడి మెజార్టీ స్థానాల్లో గెలిచే ప్రయత్నం చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రంజిత్ రెడ్డి ఎంపీగా, పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా పదవులు అనుభవించిన వారు తల్లి లాంటి పార్టీకి మోసం చేశారు. ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. అధికారం పోగానే పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారు. 93 కులాలను ఐక్యం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్. ఒక బలమైన నాయకుడు బలహీన వర్గాలకు గొంతుకై నిలబడ్డాడు. అలాంటి కాసానిని గెలిపించాలి. బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపించాలని కేటీఆర్ అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను ప్రజలకు గుర్తు చేయాలి. రుణమాఫీ, రైతుబంధు వంటి అంశాలను గుర్తు చేయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం



చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోంది. రైతు రుణమాఫీ పంద్రాగస్టు లోపు చేస్తామంటున్నారు. మళ్లీ మోసపోదామా..? ఒకసారి మోసపోయింది చాలదా..? ఒక్కసారి మోసపోతే మోసం చేసినోనిది తప్పు అయితది. రెండోసారి మోసపోతే ఎవడైతే నమ్మిండో వారిది తప్పు అయితదని కేటీఆర్ పేర్కొన్నారు.

**బలహీనవర్గాల ప్రతినిధి కాసాని**

బలహీన వర్గాలను ఒక్కటి చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాసాని ఎంతోకాలంగా రాజకీయాల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేశారని అన్నారు. నిజాయితీగా మారుపేరుగా నిలిచారని అన్నారు. మంగళవారం చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని రాజేంద్రనగర్‌లో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ సందర్భంగా బద్వేల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బలహీనవర్గాలకు సీట్లు ఇస్తే గెలవరన్న అపవాదు ఉందన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి అది తప్పని నిరూపించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలో మొదటి సారిగా బీసీ అభ్యర్థి బరిలో ఉన్నారని తెలిపారు. కాసానిని గెలిపించుకోవాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. మోదీకి, ఎన్డీఏ కూటమికి 400 కాదు..200ల సీట్లు కూడా వచ్చేలా లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా 100 నుంచి 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేదెవరైనా మన వద్దకు రావాలంటే బీఆర్ఎస్‌కు మంచి సీట్లు రావాలన్నారు. బీఆర్ఎస్‌కు 8 నుంచి 10 సీట్లు ఇస్తే మనం చెప్పినట్లే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం వింటదని చెప్పుకొచ్చారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన రంజిత్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పారిపోయే పిరికిపందలకు తప్పకుండా బుద్ధి చెప్పాలని కేటీఆర్ పేర్కొన్నారు. శ్రీరాముడు బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే కాదు.. రాముడు అందరివాడు.. అందరికీ దేవుడు అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ ఓడిపోయినా కూడా శ్రీరాముడికి ఏం కాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ పదేండ్లలో తెలంగాణ ఏం చేశారంటే బీజేపోళ్లకు చెప్పడానికి ఏం లేదు. ఏమన్న అంటే జైశ్రీరాం తప్ప ఇంకోటి లేదు. తెలంగాణకు ఒక్క కాలేజీ, పాఠశాల ఇవ్వలేదు. గుడికి పైసలు ఇవ్వలేదు. ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదు. శ్రీరాముడితో పంచాయితీ లేదు. రాముడు బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ కాదు.. రాముడు అందరివాడు.. అందరికీ దేవుడు. బీజేపీ ఓడిపోయిన తర్వాత కూడా శ్రీరాముడు మంచిగా ఉంటడు. ఏం ఫరక్ పడదు. మతం పేరుతో రాజకీయం చేయడం, ఓట్లు దండుకోవడానికి ప్రయత్నిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కేటీఆర్ సూచించారు. ఆడబిడ్డలు ఆలోచించి ఓటేయాలి. 2014లో మోదీ ప్రధాని అయినప్పుడు సిలిండర్ ధర తక్కువగా ఉండే. ఇప్పుడు పెంచిండు. మోదీ దేవుడు అని బండి సంజయ్ అంటుండు. మోదీ ఎవరికి దేవుడు..? పెట్రోల్ ధరల పెంచినందుకా..? సరుకు రవాణా ఛార్జీలు పెంచి నిత్యవసరాలు పెంచి బతుకులు ఆగం చేసినందుకు దేవుడా..? జై శ్రీరాం అంటే మనందరం మొక్కుదాం.. తెలంగాణకు నయా పైసా పని చేయని బీజేపీని మాత్రం ఓట్లతోనే తొక్కుదాం.. బుద్ధి చెబుదాం అని కేటీఆర్ అన్నారు.కృష్ణా జలాల్లో మన వాటా తేల్చాలని పదేండ్ల నుంచి కేసీఆర్ అడిగితే ఇంతరకు స్పందన లేదు. వాటా తేల్చలేదు. నీటి చుక్క పంచలేదు. పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వండి అంటే అది లేదు. ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు. బీజేపీని అడ్డుకునేది ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ మాత్రమే. ఈటల, రఘునందన్ రావు, అర్వింద్, సోయం బాపురావును ఓడించిందెవరు. కిషన్ రెడ్డిని పోటీ చేసేందుకే భయపడేలా చేసిందే బీఆర్ఎస్ అన్న విషయం గుర్తుంచుకోవాలె. రంజిత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన వెంటనే చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింది. ఈ నియోజకవర్గంలో చేవెళ్ల మూడో స్థానానికి పరిమితం అవుతుంది అని కేటీఆర్ తెలిపారు.

# అన్నదాతపై 'అకాల' పిడుగు

**- భారీగా నష్టపోయిన రైతులు**

మొత్తుకుంటున్నారు రైతులు. ఇకపోతే పలుచోట్ల సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోయాయి. ఈ సంవత్సరం అకాల వర్షాలకు తోడు నీటి సమస్య కూడా తోడయ్యింది. అకాల వర్షాలతో పంటలు దెబ్బతినడంతో మంత్రులు జిల్లాల్లో స్వయంగా పరిశీలించారు. త్వరలోనే పంట నష్టాలన్ని లెక్కకట్టి పరిహారం అందచేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. అకాల వర్షాలతో ఎన్నడూ లేని విధంగా పూర్తి పంట నష్టపోయిన ప్రాంతాల్లో బిఆర్ఎస్ నేతలు ఆయా ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిస్థితులను పరిశీలించారు. రైతులలో భరోసా నింపారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. పలు జిల్లాల్లో వాణిజ్య పంటలు నేలకొరిగాయి.

**తెలంగాణలో తేలికపాటి వర్షాలు**

తెలంగాణలో రాగల రెండురోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే, బుధవారం నుంచి వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది. గడిచిన 24గంటల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, సంగారెడ్డి తదితర ప్రాంతాల్లో మోస్తరు వర్షాపాతం నమోదైంది. బుధవారం నుంచి శుక్రవారం వరకు కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**- 30న టెన్త్ ఫలితాలు**

**- తెలంగాణ విద్యాశాఖ వెల్లడి**


19 కేంద్రాల్లో ఈ వ్యాల్యూయేషన్ పక్రియ చేపట్టారు. అయితే.. గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలు తొందరగా ప్రారంభమైన విషయం తెలిసిందే. అలాగే.. ఫలితాలు కూడా కొంత ముందుగానే విడుదల చేస్తున్నారు. అటు, తెలంగాణ ఇంటర్ ఫలితాలు ఈ నెల 24న ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ఇంటర్ విద్యా మండలి కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేయనున్నట్లు ఇంటర్ విద్యా మండలి కార్యదర్శి శ్రుతి ఓజా తెలిపారు. ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ పరీక్షల ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు దాదాపు 9,80,978 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో.. 4,78,527 మంది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు కాగా.. 4,43,993 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. ఇక ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మొదటి సంవత్సరం 48,277 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 46,542 మంది విద్యార్థులు ఉన్నారు.



## ఉత్తర భారతాన పట్టు తప్పుతున్న

# బిజేపి చాణక్యం ?

- రాజస్తాన్ లో ముస్లింలపై ద్వేషం - అలీగఢ్ ముస్లింలపై ప్రేమ ?
- అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కూడా బిజేపికి ఎదురు దెబ్బ?



హైదరాబాద్ ఏప్రిల్ 23 (ప్రజా మంటలు):: ఎన్నికల ప్రచారంలో రాజకీయ నాయకులు ఎన్నో ఆరోపణలు, ప్రత్యారోపణలు చేయడం సహజం. గల్లీ లీడర్ నుండి ఢిల్లీ లీడర్ వరకు ఎదుటి పక్షం పై విమర్శలు చేయడం సహజం. కానీ వారి భాషలో, మాటలో కొంత తేడా ఉంటుంది. దేశ ప్రధాని స్థాయి నాయకుడు కూడా గల్లీ లీడర్ స్థాయిలో మాట్లాడితేనే దేశ ప్రజలకు అభ్యంతరం వ్యక్తం చేయని తప్పని సారి పరిస్థితి ఏర్పడుతుంది. విశ్వ గురువు స్థాయి నేత మాటలను దేశ ప్రజలే కాకుండా, విదేశ ప్రజలు, నాయకులు గమనిస్తారనే కనీస అవగాహన ఉండాలనుకోవడం అత్యాశ కాదు.

రాజస్తాన్ లోని బాన్స్ వాఢ్ లో జరిగిన ఎన్నికల ర్యాలీ సభలో ఏప్రిల్ 21, ఆదివారం మాట్లాడిన మాటలు రాజకీయ, ప్రతిపక్ష నాయకులనే కాదు సాధారణ పౌరులకు కూడా ఆశ్చర్యానికి గురిచేసాయి. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, అందరి ఆస్తులను, చివరికి మంగళ సూత్రాలను కూడా లాక్కొని ఎక్కువ పిల్లలు ఉన్నా వారికి, రబాటుదారులకు(ముస్లింలకు) ఇస్తారని చెప్పడం, దిగజారిన రాజకీయాలకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ముందు నుండి బిజేపికి, అందులో నరేంద్ర మోడీకి ముస్లిం లు అంటే మరీ ద్వేషమని అందరికీ తెలుసు.

రాజస్తాన్ లో మొదటి దశ పోలింగ్ జరిగిన 12 లోక సభ స్థానాలలో గతంలో కంటే దాదాపు 6 శాతం ఓటింగ్ తగ్గిందని లెక్కలు చెపుతున్నాయి. ముఖ్యంగా నగర, పట్టణ ప్రాంతాలలో ప్రజలు వోటు వేయడానికి సుముఖత చూపలేదని సమాచారం. బిజేపి, ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు పోలింగ్ రోజు నిరాసక్తతతో, నిర్లిప్తంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే మిగతా రాష్ట్రాలలో కూడా బిజేపికి అనుకున్న రీతిలో వోట్లు పడలేదని, గతంలో గెలిచిన సీట్లు కూడా గెలవలేక పోతున్నట్లు నిఘా వర్గాల సమాచారంగా తెలుస్తుంది. ముఖ్యంగా, ఆదివాసీలు, ముస్లిములు, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు వోటు వేసినా, మద్యతరగతి ప్రజలు ఓటింగ్ పట్ల నిరాసక్తత చూపినట్లు తెలుస్తుంది.

### నాగపూర్ ఆర్ ఎస్ ఎస్ కేంద్రంలో ఏం జరిగింది?

అంతకు ముందే అంటే ఏప్రిల్ 19 న నాగపూర్ లోని ఆర్ ఎస్ ఎస్ కేంద్ర కార్యాలయానికి వెళ్ళిన మోడిని, సర్ సంఘ చాలక్ మోహన్ భాగవత్ కూడా కాలవలేదనే సమాచారం. ఒక రాత్రంతా నాగపూర్ లో ఉన్నా, నితిన్ గడ్కారీ ని కూడా కలవలేదు. ఆర్ ఎస్ ఎస్ ముఖ్యులు ఎందుకు ప్రధానిని కాలవలేక పోయారు? ఆర్ ఎస్ ఎస్ తో ప్రధాని కి ఛేదిందా? ఇవన్నీ భేతాళ ప్రశ్నలే. నాగపూర్ లో మోడి అనుకున్న రీతిలో, ఆర్ ఎస్ ఎస్ నుండి స్పందన రాలేదనే ప్రచారం జరుగుతుంది. అదే వేడిలో రాజస్తాన్ వచ్చిన మోడి, కాంగ్రెస్ పార్టీ "న్యాయ పత్ర" (మానిఫెస్టో)లో దేశ సంపాదనంతా ముస్లింలకే పంచుతారని, చివరికి మంగళ సూత్రాలను కూడా దక్కనీయరని మాట్లాడారు.

నిజానికి "మంగళ సూత్రం: అనేది దక్షిణ భారత దేశ ప్రజల పవిత్రమైన భార్యాభర్తల బంధానికి ప్రతీక. ఈ ఆచారం, మంగళసూత్రం కట్టడం అనేది ఉత్తర భారత దేశంలో లేనే లేదు. అక్కడ నుదుట కుంకుమ దిద్దాడమే ఆచారం. మరో రకమైన ఆచారం లో పెళ్ళిళ్ళు జరుగుతాయి. మారిన కాలంలో, సినిమా, సటివి సీరియల్ ల ప్రభావంతో ఇప్పుడిప్పుడే కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా నగరాలలో మంగళ సూత్రం అనే దానికి కొంత ప్రాధాన్యత ఏర్పడుతుందని అనుకొంటున్నారు. లేని "మంగళ సూత్రం" ను కాంగ్రెస్ లాగేసుకొని, ముస్లిం లకు ఇస్తుందనడం, ప్రధాని లో ఏర్పడ్డ నిరాశ,నిస్పృహలకు నిదర్శనంగా చెప్పుకొంటున్నారు.

### అలిగఢ్ లో ముస్లింలపై పొంగిన ప్రేమ

రెండు రోజుల్లో ప్రధాని మాటలలో మళ్ళీ ప్రేమ పొంగిపొరలడం, ఆయా ప్రాంతాలలో తమ అవసరాలకు అనుగుణంగా ముస్లింలను వాడుకొనే ప్రయత్నం చేస్తున్నారనడానికి, ఆయనకు ఎన్నికలు, వోట్లు, అధికారం కన్నా ఏది ప్రధానం కాదని మోడి అలిగఢ్ లో చేసిన ప్రసంగమే చెపుతుంది. రాజస్తాన్ లో ముస్లిం ల వోట్ల కన్నా హిందువుల వవట్లే ఎక్కువ. కానీ అలిగఢ్ చుట్టుప్రక్కల ఉన్న నియోజకవర్గాలలో ముస్లింల వోట్లు ఎక్కువ. వారిని మచ్చిక చేసుకోవడానికే ప్రధాని మోడి " హజ్ యాతరలో ముస్లిం మహిళలు, భారత దేశం నుండి పోయే వారికి సులువైన వీసా సౌకర్యం, ఎక్కువ కోటా" లాంటి విషయాలలో తాను సౌదీ దేశ అధికారుయాలతో, రాజుతో మాట్లాడి, భారతీయ ముస్లిం లకు ఎంతో మేలు చేసానని చెప్పుకొన్నారు.

వోట్ల కొరకు జాతుల మధ్య, వర్గాల మధ్య, మతాల మధ్య విద్వేషాలను పెంచడానికి ఏ మాత్రం వెనుకాడరాని ఈ రెండు చోట్ల జరిగిన సభలలో ప్రధాని మోడి చేసిన ప్రసంగాలు స్పష్టం చేస్తున్నాయి. మాట విద్వేష పూరిత ప్రసంగాలు చేయడం ఎన్నికల నిబంధనల ప్రకారం నిషేదం. దీనిపై ఎన్నికల కమీషన్ కు వందలాది ఫిర్యాదులు అందాయి. ఎన్నికల కమీషన్ నిర్లజ్జగా, ఇలాంటి అన్నిరకాల బిజేపి ప్రచారాన్ని చూసి, చూడనట్లుగా ఉండడం ప్రజాస్వామ్యానికి చెడు అని పరిశీలకులు భావిస్తున్నారు.

# కాంగ్రెస్‌కు 14 సీట్లు గ్యారెంటీ

- కెసిఆర్ మోకాళ్ల యాత్ర చేసినా లాభం లేదు
- నల్లగొండ, భువనగిరిలో కాంగ్రెస్‌దే విజయం
- జగదీశ్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ (ప్రజా మంటలు): కాంగ్రెస్ 14 సీట్లు గెలుస్తుందని, 2 లేదా 3 సీట్లు బీజేపీ గెలుస్తుందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అంతేకాకుండా.. బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రావడం కష్టమే అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సాగునీటి రంగానికి కేసీఆర్ తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే ఏ ముఖం పెట్టుకొని మిర్యాలగూడ నుంచి కేసీఆర్ బస్సు యాత్ర చేపడుతున్నారని ప్రశ్నించారు. దేశంలో మత ఘర్షణలు చెలరేగేలా మోదీ మాట్లాడటం బాధాకరమని చెప్పారు. మొదటి దశ ఎన్నికల్లో ఇండియా కూటమికే క్కువ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తర భారత్ లో బీజేపీ పరిస్థితి బాగలేదన్న మంత్రి కోమటిరెడ్డి అందుకే దక్షిణ భారత్ పై ఫోకస్ పెట్టారని తెలిపారు. బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారన్న ఆయన తాను పిలిస్తే 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి వస్తారని తెలిపారు. నల్గొండ , భువనగిరిలో కేసీఆర్, కేటీఆర్ ఎంత ప్రచారం చేసిన కూడా డిపాజిట్ కూడా రాదన్నారు. ఇప్పటికైన, కేసీఆర్ తన ప్రవర్తన మార్చుకొవాలని హితవు పలికారు. అదే విధంగా బీజేపీ ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్ రెడ్డిపై కూడా మంత్రి కోమటి రెడ్డి మండిపడ్డారు.

**కెసిఆర్ మోకాళ్ల యాత్ర చేసినా లాభం లేదు**

కేసీఆర్ బస్సు యాత్ర కాదు.... మోకాళ్ళ యాత్ర చేసినా నల్గొండ, భువనగిరిలలో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ రాదంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో ఓటమికి మించి పార్లమెంటులో ఓడిపోతున్నారని మంత్రి అన్నారు బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ మధ్య వార్ ఏపాటితో అందరికీ తెలిసిందే. ఒకరిపై ఒకరు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసుకుంటూ దుమ్మెత్తిపోస్తుంటారు. తాజాగా జగదీష్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14సీట్లు గెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.... మూడుసార్లు మూడు నాలుగు వేలతో గెలిచినాయాన లీడర్ కాదని అన్నారు. మిర్యాలగూడలో మందు అమ్మిన కేసు ఇప్పటికీ ఉందని.. మూడు మర్డర్ కేసులో ఉన్నారన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ గురించి జగదీష్ రెడ్డి మరోసారి మాట్లాడితే దెబ్బలు తింటారని హెచ్చరించారు. తన స్థాయికి అలాంటి వ్యక్తి గురించి మాట్లాడడం ఇదే చివరిసారి అంటూ జగదీష్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. జగదీష్ రెడ్డికి సుఖేందర్ రెడ్డి చాలన్నారు. నల్గొండ, భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థులు సర్పంచ్‌గా పనికిరారని విమర్శించారు. నల్గొండ అభ్యర్థి వాళ్ల సొంత ఊర్లో సర్పంచ్‌గా కూడా గెలవలేరన్నారు.



## నేటినుంచి కేసీఆర్ బస్సుయాత్ర



మిర్యాలగూడలో ప్రారంభమై సిద్దిపేటలో జరిగే బహిరంగసభతో ఈ యాత్ర ముగుస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. దాదాపు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకటి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్‌షోలు ఉండే విధంగా బస్సు యాత్రను ప్లాన్ చేశారు. తమ నియోజకవర్గాల్లో కూడా కేసీఆర్ బస్సు యాత్ర చేయాలంటూ వివిధ నియోజకవర్గాల నేతల నుంచి డిమాండ్ వస్తున్నది. అయితే, సమయం తక్కువగా ఉండటం, ఎండ వేడి దృష్ట్యా కొన్ని నియోజకవర్గాల్లోనే బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించారు.

## మానేరు వాగుపై కుప్పకూలిన వంతెన



ఈ ఘటన చోటుచేసుకుంది. ఓడేడు నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గర్మిళ్లపల్లి మధ్య దూరం తగ్గించేందుకు వాగుపై ఈ వంతెన నిర్మిస్తున్నారు. 2016లో పనులు ప్రారంభమయ్యాయి. మధ్యలో కాంట్రాక్టర్లు మారడం, నిధుల లేమి తదితర కారణాలతో నిర్మాణం ఆలస్యమవుతూ వస్తోంది. అక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక మార్గంలో స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో వంతెన కూలడంతో పెను ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పగటివేళ రాకపోకల సమయంలో కూలి ఉంటే ప్రాణ నష్టం జరిగి ఉండేదని చెబుతున్నారు. వంతెన నిర్మాణం నాణ్యతపై విమర్శలు వస్తున్నాయి. పిల్లర్లు, గట్టర్లకు మధ్య బ్యాలెన్సింగ్ కోసం పెట్టిన చెక్క ముక్కలు చెదలు పట్టాయి. దీంతో గట్లర్లు ఒకవైపు వంగినట్లు తెలుస్తోంది. చాలా రోజులుగా నిర్మాణం చేపట్టకపోవడంతో బ్యాలెన్స్ తప్పి కూలినట్లు సమాచారం.

**నాణ్యత లోపం వల్లే కూలింది: మంత్రి శ్రీధర్‌బాబు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో వంతెన కూలిన ఘటనపై విచారణ జరిపిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు. కమిషన్ల కోసం గత ప్రభుత్వం నాసిరకంగా పనులు చేపట్టడం వల్లే కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలు, తాజాగా వంతెన కూలిన ఘటన జరిగిందని పెద్దపల్లి–భూపాలపల్లి జిల్లాల మధ్య గాలి దుమారానికి కుప్పకూలిన ఓడేడు వంతెన నాణ్యతపై విచారణ చేపట్టాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామాల మధ్య రాకపోకల కోసం మానేరువాగుపై తొమ్మిదేళ్ల క్రితం నిర్మాణం చేపట్టారు. ఆగస్టు 2016లో అప్పటి మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఈటల రాజేందర్ శంకుస్థాపన చేశారు. ఈ వంతెన నిర్మాణం పూర్తి అయితే ఇరుగు పొరుగు జిల్లాల మధ్య దూరం తగ్గుతుందని చేపట్టారు. నిర్మాణంలో ఉన్న ఈ వంతెనకు సంబంధించి మూడు పిల్లర్లపైన అమర్చిన గట్కర్స్ సోమవారం రాత్రి కూలిపోయాయి. 2016 ఆగస్టు నెలలో రూ.49 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులను మొదట్లో ప్రారంభించారు. దాదాపు 23 పిల్లర్లు నిర్మించారు. "తొమ్మిదేళ్లుగా అరకొర పనులతో నిర్మాణంలో ఉన్న మానేరు వాగు వంతెన ఇవాళ కూలిపోయింది. దీనికి నాటి బీఆర్?ఎస్? ప్రభుత్వం కారణం కాదా? కాళేశ్వరం ప్రాజెక్ట్? విషయంలో కాంగ్రెస్? వాళ్లు లొల్లిపెట్టుకుంటున్నారని అంటున్నారు. మరి దీనికి వారేం సమాధానం చెబుతారు. నాణ్యతా లోపం అని తెలిసినప్పటికీ పట్టించుకోకుండా కాంట్రాక్టర్?లకు మేలు చేయాలని, నాటి ప్రభుత్వ పెద్దలు తీసుకున్న నిర్ణయమే ఇవాళ్టి సంఘటనకు కారణం." అని అన్నారునిధుల లేమి, ఇతరత్రా కారణాలతో ఇద్దరు గుత్తేదారులు పనులు నిలిపివేశారు. నిర్మాణం పూర్తికాక ముందే నేలకొరిగిందంటే, నాణ్యత లోపం ఉన్నట్లేనని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మేడిగడ్డలో ఏం జరగక ముందే రాజకీయం చేస్తున్నారని ఎదురు దాడికి దిగిన నాయకులు, దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఈ ఓడేడు బ్రిడ్జి నాణ్యతతో పాటు కంభంపల్లి వంతెన నాణ్యత కూడా పరిశీలించాలని కోరారు. బీఆర్ఎస్? చేపట్టిన అభివృద్ధి పనులకు ఈ వంతెన నిదర్శనం : బీఆర్?ఎస్? పార్టీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధికి సంబంధించిన వంతెన నిర్మాణం కూలడంతో, నాటి నిర్మాణం ఏ విధంగా ఉందో మరోసారి రుజువు అయిందని తెలుస్తోందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మహా ముత్తారం మండలంలో పెద్దపల్లి లోక్?సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ తరఫున నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, బీఆర్?ఎస్?పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నాణ్యత, నిర్లక్ష్యం, ఇష్టారాజ్యంగా గుత్తేదార్లకు, బీఆర్?ఎస్ అప్పటి ప్రజాప్రతినిధులకు మేలు చేయాలని ఉద్దేశంతో నిర్మాణం చేసినట్లు తెలిపారు. మంథని నియోజకవర్గం పరిధి ఓడేడులో హైలెవల్ వంతెన నిర్మాణం పూర్తి చేయకుండా గుత్తేదార్ల నిర్లక్ష్యం, నాణ్యతా లోపంతో వంతెన కూలిపోయినట్లు తెలిపారు. దీనిపై అప్పటి ప్రభుత్వ ప్రతినిధులను ప్రశ్నిస్తున్నామన్నారు. ఈ ఘటనపై కచ్చితంగా పూర్తిస్థాయిలో విచారణ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం చేశారా? తదతర అంశాలపై విచారణ చేస్తామన్నారు. ఒకవేళ రాకపోకలు సాగే సమయంలో కూలితే పెను ప్రమాదం సంభవించేదని తెలిపారు.

## 'క్షమాపణ' మీ ప్రకటనల పరిమాణంలోనే ఉందా?

**– పతంజలిని ప్రశ్నించిన సుప్రీంకోర్టు ధర్మాసనం – విలేకరుల సమావేశం నిర్వహించడం ఏంటి?**
**– రామ్‌దేవ్ బృందానికి సుప్రీంకోర్టు చురకలు**



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): పతంజలి తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసు (పీటీఐ)పై విచారణ కోసం యోగా గురు రామ్‌దేవ్ సుప్రీంకోర్టుకు వచ్చారు. తప్పుదోవ పట్టించే ప్రకటనలపై సుప్రీం కోర్టులో విచారణ సందర్భంగా పతంజలి ఆయుర్వేద్, 67 వార్తాపత్రికల్లో క్షమాపణలు ప్రచురించామని, కోర్టు పట్ల తమకు అత్యంత గౌరవం ఉందని, తమ తప్పులు పునరావృతం కాబోవని పేర్కొంది. పతంజలి వార్తాపత్రికలలో పెట్టిన క్షమాపణ పరిమాణం దాని ఉత్పత్తులకు సంబంధించిన పూర్తి పేజీ ప్రకటనలను పోలి ఉందా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ప్రకటనలో, "మా న్యాయవాదులు సుప్రీంకోర్టులో ప్రకటన చేసిన తర్వాత కూడా ప్రకటనలను ప్రచురించడం, విలేకరుల సమావేశం నిర్వహించడం తప్పు" అని పతంజలి క్షమాపణలు కోరింది. పతంజలి ప్రకటనల కోసం రూ. 10 లక్షలు ఖర్చయిందని సుప్రీంకోర్టులో పేర్కొంది. సుప్రీంకోర్టు విచారణకు ముందు వారం రోజుల తర్వాత ఎందుకు క్షమాపణలు చెప్పారని జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. "క్షమాపణ మీ ప్రకటనల పరిమాణంలోనే ఉందా?" జస్టిస్ హిమా కోహ్లీ అన్నారు. బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. ఇతర ఎఫ్ఎంసీజీలు కూడా తప్పుదోవ పట్టించే ప్రకటనలను ప్రచురిస్తున్నాయని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇది ముఖ్యంగా చిన్నారులు, పాఠశాలలకు వెళ్లే పిల్లలు, సీనియర్ సిటిజన్లు.. వారి ఉత్పత్తులను వినియోగిస్తున్న వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని అని జస్టిస్ హిమా కోహ్లీ అన్నారు. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ యాక్ట్ దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం తీసుకున్న చర్యలను పరిశీలించాలని ఈ కేసులో వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖను అభ్యర్థించాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. గతంలో రామ్‌దేవ్ బాబా, ఎండీ బాలకృష్ణ క్షమాపణలు పరిశీలిస్తామని.. వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణలు చెబుతూ ప్రకటనలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలోనే నేడు ఆ కేసుపై విచారణ జరిపింది. అల్లోపతిని, వైద్యులను చులకన చేసే ప్రకటనలు చేస్తోందని పతంజలిపై 2022, ఆగస్టులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ).. సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం గతేడాది నవంబర్ 21న పతంజలికి వార్నింగ్ ఇచ్చింది. అయినప్పటికీ తీరు మార్చుకోకపోవడంతో ఫిబ్రవరి 27న పతంజలి ప్రకటనలపై నిషేధం విధించింది.

# చైల్డ్‌కేర్ లీవ్‌లను తిరస్కరించలేం..

## - వికలాంగ పిల్లల తల్లులకు చైల్డ్‌కేర్ లీవ్ ఇవ్వొచ్చు
## - చైల్డ్‌కేర్ లీవ్‌పై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ (ప్రజామంటలు):
చైల్డ్ కేర్ లీవ్‌పై సుప్రీం కోర్టు వికలాంగ పిల్లల సంరక్షణకు సెలవు ఇవ్వకపోవడాన్ని సుప్రీంకోర్టు తీవ్రమైన అంశంగా పరిగణించింది. వికలాంగ బిడ్డను చూసుకునే తల్లికి శిశు సంరక్షణ సెలవును నిరాకరించడం శ్రామికశక్తిలో మహిళల సమాన భాగస్వామ్యాన్ని నిర్ధారించే రాష్ట్ర రాజ్యాంగ విధిని ఉల్లంఘించడమేనని సోమవారం పేర్కొంది. వికలాంగులైన పిల్లలతో పనిచేసే మహిళలకు చైల్డ్ కేర్ లీవ్ (సీసీఎల్) మంజూరు చేసే అంశంపై విధాన నిర్ణయం తీసుకోవడానికి హిమాచల్ ప్రదేశ్ చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలాతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. పిటిషన్‌లో తీవ్రమైన అంశం లేవనెత్తబడిందని, శ్రామికశక్తిలో మహిళలు పాల్గొనడం ప్రత్యేక హక్కు కాదని, రాజ్యాంగపరమైన అవసరం అని, ఆదర్శవంతమైన యజమానిగా ఉన్న రాష్ట్రానికి ఇది తెలియదని పేర్కొంది. ఈ కేసులో కేంద్రాన్ని పార్టీగా చేర్చి, దానిపై నిర్ణయం తీసుకునేందుకు అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి సహాయం కోరాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. పిటిషనర్ మహిళ హిమాచల్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. పిటిషనర్ మహిళ (రాష్ట్రంలో భౌగోళిక విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు)కు సీసీఎల్ మంజూరు చేయాలనే పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర అధికారులను కోర్టు ఆదేశించింది. వారి కుమారుడు జన్యుపరమైన రుగ్మతతో బాధపడుతున్నాడు. పుట్టినప్పటి నుండి అనేక శస్త్రచికిత్సలు చేయించుకున్నాడు. ఆమె కొడుకు చికిత్స కొరకు సీసీఎల్ అప్లై చేయగా.. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ నిబంధనల కారణంగా ఆమె సీసీఎల్‌ను తిరస్కరించబడింది. ఈ క్రమంలోనే ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. అటువంటి సెలవులను తిరస్కరించడం వల్ల పని చేసే తల్లి తన ఉద్యోగాన్ని విడిచిపెట్టవలసి వస్తుందని, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలతో ఉన్న స్త్రీకి ఇది చాలా ముఖ్యమైనదని ధర్మాసనం పేర్కొంది. వికలాంగుల హక్కుల చట్టం, 2016కి అనుగుణంగా సీసీఎల్‌పై విధానాన్ని సవరించాలని బెంచ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కమిటీలో చీఫ్ సెక్రటరీతో పాటు రాష్ట్ర మహిళా శిశు అభివృద్ధి, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కూడా ఉంటారని, జూలై 31లోగా సీసీఎల్ ఏ అంశంపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

# అపాయంలో ఉపాయం..






" ఏమిటి అల్లుడు వెదుకుతున్నావు "అన్నాడు కోతిని చూసిన కుందేలు . "నాచెట్టు పైన కూర్చొని రాత్రి ఆహారంగా దోర జామకాయ తిందామని చేతిలోనికి తీసుకున్నా చేజారి కిందపడింది. దాన్ని వెదుకుతున్నా " అన్నాడు కోతి " జామకాయ పడిందేమో మీఇంటివద్ద అక్కడ పారేసుకుని ఇక్కడ ఎందుకు వెదుకుతున్నావు? "అన్నాడు కుందేలు . " నేను తెలివి తక్కువ వాడిని అనుకుంటున్నావా? అక్కడ చీకట్లో వెదకడానికి నేను ఉండేది పెద్ద చెట్టు అందువలన చెట్టుకింద అంతా చీకటిగా ఉందిఅందుకే వెన్నెల్ల వెలుగులో ఇక్కడ వెదుకుతున్నా,నాదగ్గర ఇలాంటి విద్యలు చాలా ఉన్నాయి నువ్వు కూడా నేర్చుకో " అన్నాడు కోతి. కోతిమాటలు వింటూ కళ్ళుతిరిగిన కుందేలు "అల్లుడూ నీఅంత తెలివైనవాడు ఈ భూమిపైన మరోకరు ఉండరు. "సరే మామా వేగుచుక్క పొడిచింది మరికొంత సేపట్లో తెల్లవారబోతుంది నువ్వుకూడా వచ్చి వెదికితే బాగుంటుంది " అన్నాడుకోతి. " నేను అలా కూర్చుంటా నువ్వే చూడు "అన్నాడు కుందేలు.మరికొంత సేపటికి తెల్లవారింది.

" ఈ పిల్ల రామచిలుక వారం రోజులుగా కనపడ్డంలా ఈ ఎండలకు పోయిందంటావా "అన్నాడు కుందేలు. " మామా గోడలకు చెవులుంటాయి,పిల్లరామ చిలుకవి పాము చెవులు మన మాటలు విన్నదంటే తన తికమక తెలుగుతో మనిద్దరిని ఉతికి ఆరవేస్తుంది "అన్నాడు కోతి. ఫటమని మూతి పైన బలంగా దెబ్బపడటంతో ఎత్తుగాఉండే మూతి మరింత వాచి ముందుకు వచ్చి, పట్టపగలే నక్షత్రాలు కనిపించాయి కోతికి." భడవ గోడకు , పాముకు చెవులు ఎక్కడ చూసావు ?కోయిలయ్య పాడుతుంటే కోకిలమ్మ అనడం, జతకోసం మగనెమలి పురివిప్పి ఆడుతుంటే నెమలమ్మ ఆట అనడం , తెలిసి తెలియకుండా ఇటువంటి ప్రచారాలు చేసావో తోలుతీస్తా "అన్నది పాము. కన్నీళ్ళు తుడుచుకుంటూ తల ఊపాడు కోతి. ఆహారం వెదుకుతూ కోతిని పలకరిద్దామని వచ్చిన ఎలుకను చటుక్కున పట్టుకొని చుట్టు కోసాగింది పాము. విషయం అర్థమైన ఎలుక పకపకా నవ్వసాగింది. "మరణించ బోతూ ఎందుకు ఇంతలా నవ్వుతున్నావు?"

అన్నది పాము. నేను దీర్ఘకాలంగా వ్యాధితో బాధపడుతూ, కోతిబావని విషం ఉన్నకాయలు గురించి రాత్రి అడిగి తెలుసుకున్నాను. ఉదయం ఆ విషం ఉన్నకాయ తిని, చావడానికి మంచి సలహా ఇచ్చిన కోతిబావను కడసారి చూడటానికి వచ్చాను. ఇంతలో నువ్వు ప్రమాదం అని తెలియక నన్ను పట్టుకున్నావు .నాజాతకంలో ఉందిలే పిసినారి పీనుగ ఒంటరిగా పోదుఅని. విషపూరితమైన నన్ను మింగావనుకో నాతోపాటు నువ్వు మరణిస్తావు "అన్నది ఎలుక. " ఎంతపని చేసావు ఆవిషం ఉన్న కాయలు తినకుండా ఉండటాని నీకు చెప్పేనేకాని వాటిని తిని ప్రాణాలమీదకు తెచ్చుకుంటావనుకోలేదు " అని బావురమన్నాడు కోతి. "ఆపండహె మీగోల విషం మింగిన నిన్ను నేను మింగడానికి అమాయకుడినో, వేపకాయ అంత వెర్రి,వెలగపండు అంత తిక్క నాకు లేదు మీచావు మీరు చావండి " అని ఎలుకను వదలి ముందుకు వెళ్ళి అనుమానంగా వెనుతిరిగి చూసింది పాము. అక్కడ ఎలుక,కోతి పామును ఎక్కిరిస్తూ చిందులు వేస్తూన్నాయి. తన తెలివితక్కువ తనానికి సిగ్గుపడుతూ,ఎలుక తెలివిని మెచ్చుకుంటూ వెళ్ళిపోయింది పాము.

-బెల్లంకొండ నాగేశ్వరరావు. .
చెన్నయ్ .

# నేటి నుంచి వేసవి సెలవులు

## - జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం



హైదరాబాద్ (ప్రజామంటలు):
తెలంగాణలో నేటి నుంచి అంటే ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. దీంతో.. వేసవి సెలవులను హాయిగా ఎంజాయ్ చేసేందుకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు. 50 రోజుల పాటు ఎంజాయ్ చేసేందుకు ప్లాన్ వేసుకున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో వన్ డే స్కూల్స్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే.తెలంగాణలో మార్చి 15 నుంచి హాఫ్ డే స్కూల్స్ ప్రారంభంకాగా నేటితో ముగియనున్నాయి. దీంతో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు రేపటి నుంచి (ఏప్రిల్ 24 నుంచి) జూన్ 11 వరకు వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 పరీక్షలు నిన్న అంటే సోమవారం జరిగింది. పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి ఆన్ లైన్ ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చారు. రేపటి నుంచి (ఏప్రిల్ 24 నుండి) జూన్ 11 వరకు విద్యార్థులకు దాదాపు 50 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఆ తర్వాత జూన్ 12 నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి. ఈ మేరకు అధికారులు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు.ఇంటర్ కాలేజీల విషయానికొస్తే.. ఇంటర్ పరీక్షలు పూర్తయిన నేపథ్యంలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు మార్చి 30 నుంచి కాలేజీలకు సెలవులు ప్రకటించింది. ఈ సెలవులు మార్చి 30 నుండి మే 31 వరకు ఉంటాయి. అంటే వారు సుమారు రెండు నెలల పాటు సెలవులను ఆనందిస్తారు. జూన్ 1న కాలేజీలు పునఃప్రారంభమవుతాయి.ఏపీలో కూడా ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఇంటర్ కాలేజీ విద్యార్థులకు ఇప్పటికే సెలవులు ప్రారంభమయ్యాయి. మే 31 వరకు ఇవి కొనసాగనున్నాయి.జూన్ 1 నుంచి కాలేజీలు పున:ప్రారంభం కానున్నాయి.ఇప్పటికే రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. మే నెలకు ముందే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. జూన్ మూడో వారం వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అదే జరిగితే.. పాఠశాలలకు వేసవి సెలవులు పొడిగించే అవకాశం ఉందని, అప్పటి పరిస్థితిని బట్టి అధికారులు నిర్ణయం తీసుకుంటారు.

# హిజ్బుల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడి

లెబనాన్ (ప్రజామంటలు):



హమాస్‌పై యుద్ధంతో ఇరాన్ మద్దతు గల సంస్థ హిజ్బుల్లా సోమవారం నాడు అర్థరాత్రి ఇజ్రాయెల్‌పై 35 రాకెట్లతో దాడి చేసింది. ఇజ్రాయెల్ ఆర్మీ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేసినట్లు హిజ్బుల్లా పేర్కొంది. లెబనాన్‌కు చెందిన కత్యుషా రాకెట్లు ఇజ్రాయెల్‌లోని సఫేద్ నగరంలో పడిపోయాయని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడిఎఫ్) తెలిపింది. అయితే, ఈ దాడిలో ఇజ్రాయెల్‌లో 10 మంది సైనికులు, 8 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఈ ఘటన తర్వాత ఇజ్రాయెల్ లెబనాన్‌లోని రాకెట్ లాంచింగ్ సైట్‌పై దాడి చేసి ప్రతీకారం తీర్చుకుంది.కాగా, లెబనాన్ లోని గ్రామాలపై ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఈ దాడి జరిగిందని లెబనాన్ స్టేట్ న్యూస్ ఏజెన్సీ (%చీచీూ%) తెలిపింది. అయితే, ఇజ్రాయెల్ ఇటీవల లెబనాన్‌లోని షరీఫా, ఒడాస్సే, రబ్ లాటిన్ గ్రామాలలో హిజ్బుల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు కొనసాగించింది. ఇక, టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ ప్రకారం.. హమాస్‌పై యుద్ధం ప్రారంభమైన తర్వాత హిజ్బుల్లా ఇజ్రాయెల్‌పై నిరంతరం దాడి చేస్తోందని చెప్పుకొచ్చింది. ఈ సమయంలో ఇజ్రాయెల్ ప్రతీకార చర్యలో ఇప్పటి వరకు 376 మంది హిజ్బుల్లా యోధులు మరణించారు అని వెల్లడించింది.

# మోడీ 'చొరబాటుదారుల' వ్యాఖ్యలపై ఈసీ పరిశీలన

న్యూఢిల్లీ (ప్రజామంటలు):



ప్రధాని నరేంద్రమోడీ చేసిన వివాస్పద వ్యాఖ్యలను కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) పరిశీలిస్తోంది. ఇటీవల రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ..ముస్లింలను ఉద్దేశిస్తూ 'చొరబాటుదారులు' అంటూ వ్యాఖ్యానించారు. దీనిపై కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది. దీనిపై తమకు ఫిర్యాదు అందిందని, తాము ఈ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నట్లు ఈసీ వెల్లడించింది. ఏప్రిల్ 21న బన్స్వారాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.." కాంగ్రెస్ మేనిఫెస్టోలో మన తల్లుల, సోదరీమరణుల బంగారాన్ని లెక్కింది, దానిని పంచుతామని చెబుతున్నారు. వారు ఎవరికి పంచుతారు- మన్మోహన్ సింగ్ హయాంలో దేశంలోని ఆస్తులపై మొదటి హక్కు ముస్లింలకే ఉందని చెప్పారు" అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేశ ఆస్తులపై ముస్లింకే తొలి హక్కు ఉందని చెప్పారు. దీనర్థం ఈ ఆస్తి ఎవరికి పంచుతారు, ఎక్కువ మంది పిల్లల ఉన్నారవారికా.? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చొరబాటుదారులకు పంచుతుందని చెబుతోందని, మీరు కష్టపడి సంపాదించిన డబ్బు చొరబాటుదారులకు వెళ్లాలా..? మీరు దీన్ని ఆమోదిస్తారా..? అని ప్రధాని మోడీ అడిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బంగారం, కష్టపడి సంపాదించిన డబ్బును అక్రమ వలసదారులకు లాక్కుని తిరిగి పంపిణీ చేస్తుందని చెబుతోంది, ఇది మీకు ఆమోదయోగ్యమా..? అని ప్రజల్ని ప్రశ్నించారు.

# స్థానిక సమస్యల పరిష్కారం..
# పంచాయితీ రాజ్ లక్ష్యం

ఏప్రిల్ 24..
జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్ 24న భారతదేశంలో ప్రతి ఏటా నిర్వహిస్తారు. పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడం కోసం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంతో ఈ దినోత్సవం నిర్వహించ బడుతుంది.




భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపు దిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్ గా మార్చారు.

కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగా త్మక ప్రాతిపదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యా లు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించారు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి.

బల్వంతరాయ్ మెహతా స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యా డు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు.

1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కారక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీ క్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది.

బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 - అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయా భివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి.
భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం..."నేడు ప్రారంభమ వుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి". మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు.

బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు... దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి. 1) జిల్లా స్థాయిలో - జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో - పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమ బద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరి పాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి.

## ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనపరచిన ఆర్.ఆర్.కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన జువ్వాడి నర్సింగరావు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 23 (ప్రజామంటలు): ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ పరీక్షల చైర్మన్ మధుమతి, ఫార్మర్ చైర్మన్ ఏ ఎస్ కిరణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్.ఆర్.కాన్వెంట్ స్కూలులో పరీక్షలు నిర్వహించడం జరిగింది, ఈ పరీక్షల్లో స్టేట్ టాపర్ గా ముమ్మడి హిమన్వి, ఎక్సలెంట్ గోల్డ్ మెడల్ సహస్ర, క్లాస్ టాపర్ లుగా పిట్ల రిత్విక, ఎడపెల్లి హర్షిని, బెల్లాల రిశిక్ పటేల్, శ్రీనిర్, రిషి, దక్షతలు మరియు బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు రెబ్బటి రాజశేఖర్, ఇన్స్పైరింగ్ టీచర్ అవార్డు కల్లెడ సుదీక్ష, ఎల్ అను మరియు గోల్డెన్ స్కూల్ అవార్డు రావడం జరిగింది. వీరికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా మెడల్స్ మరియు సర్టిఫికెట్ లు అందచేసి అభినందించడం జరిగింది. జువ్వడి నర్సింగరావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు నేషనల్ స్థాయిలో ప్రతిభ చాటడం అభినందనీయం ముందు ముందు కూడా మంచిగా చదువుకొని మంచి రంగాలలో స్థిరపడలని కోరారు. దీనికి సహకరించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు, ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రెబ్బటి రాజశేఖర్, యాదవ్, మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, జేఎన్ వెంకట్-సునీత, కొక్కు పురుషోత్తం, జెట్టి లింగం, నెరేళ్ల దేవేందర్, దూదిగం గంగాధర్, నాగన్న, నల్ల రమేష్, వెంకట్ రెడ్డి, రామరాజు, క్యాతం తిరుపతి, గడ్డం శంకర్ రెడ్డి, రామనుజం, టీచర్లు భరత్, సుదీక్ష, రవళి, మోక్షజ, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యమును కొనుగోలు చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్



ఎల్కతుర్తి ఏప్రిల్ 23 (ప్రజామంటలు): ఇటీవల రాష్ట్రంలో జిల్లాలో అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బంది గురి అవుతున్నారు. ఐకెపి కేంద్రాల్లో వరి ధాన్యము ను వెంటనే యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులకు ఉపయోగపడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి మాట్లాడుతూ.... రబీ సీజన్లో వేసిన వరి మొక్కజొన్న తదితర పంటలకు నీరు అందక అక్కడక్కడ చేతికి వచ్చిన పంటలు ఎండిపోవడం జరిగింది. అట్టి పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిక్షపతి డిమాండ్ చేశారు.

ఎన్డీఏ ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి కేంద్రంలో అధికారం ఉంది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు నిరుద్యోగులకు అందిస్తామని.. విదేశాల్లో నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పౌరునికి 15 లక్షల రూపాయలు అందిస్తామని.. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని వ్యవసాయ కూలీలను ఆదుకుంటామని చెప్పి ఉన్న ఉద్యోగాలను ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను నిర్వీర్యం చేసి ప్రైవేటు పెట్టబడుదారులకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెట్టి లక్షల కోట్ల రూపాయలు రాయితీల పేరు మీద కేంద్రం కార్పొరేటర్ రంగానికి పెద్దపీట వేస్తూ ప్రజల సంక్షేమాన్ని మరిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారులకు వచ్చిన నుండి దళితులపైన ఆదివాసుల పైన ముస్లిం మైనార్టీల పైన క్రిస్టియన్స్ పైన హత్యలకు జరిన కూడా స్పందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రజాస్వామ్యం రక్షించడంలో పూర్తిగా విఫలం చెందిందని. ప్రపంచంలో భారత రాజ్యాంగం పెద్దది ఆయన ఈ దేశంలో రాజ్యాంగం మీద అనేక దాడులు జరుగుతున్నా కూడా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం రక్షించడం కోసం భారత రాజ్యాంగాన్ని కాపాడు కోసం ప్రజలకు ఉపయోగపడే విధంగా విద్యా వైద్యం అందించిన కోసం ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ ప్రజలను కోరుతుంది. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు.. నాయకులు నిమ్మల మనోహర్, తండ ముండయ్య, గడ్డం రాజనర్సు, మర్రి విజయ్, అంబాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ డమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే




కొడిమ్యాల ఏప్రిల్ 23 (ప్రజామంటలు): కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ విద్యా భారతి విద్యాసంస్థలలో గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు పై తరగతికి వెళ్లడానికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతిక నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా శిక్షణా శిబిరానికి ఎంపికైన సీతాఫల్మండి స్టూడెంట్

సికింద్రాబాద్ ఏప్రిల్ 23 (ప్రజామంటలు): సీతాఫల్మండి కి చెందిన సీనియర్ జర్నలిస్ట్ యశ్వంత్ (నానీ) కుమారుడు స్టూడెంట్ జీఎం రేవంత్ వెయిట్ లిఫ్టింగ్ జాతీయ క్రీడా శిక్షణా శిబిరానికి ఎంపికయ్యారు. జింఖానా గ్రౌండ్ లో గురువు శివకుమార్ వద్ద శిక్షణ పొందిన రేవంత్ గతంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని నాలుగు సార్లు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జైపూర్ లో నిర్వహించే శిక్షణా శిబిరానికి ఎంపికైన రేవంత్ ను పలువురు అభినందించారు. రేవంత్ భవిష్యత్ లో వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మరింతగా రాణించి, దేశానికి మరిన్ని పతకాలను సాధించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్ ఆకాంక్షించారు.








## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

కోరుట్ల ఏప్రిల్ 23 (ప్రజామంటలు): చిన్న హనుమాన్ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని వివిధ దేవాలయాల్లో జయంతి వేడుకలు ఘనంగా జరిపారు కాల్వగడ్డ ప్రాంతంలోని సంకట మోచన హనుమాన్ దేవాలయం, సత్య అభయాంజనేయ స్వామి బస్టాండ్ రోడ్, వేములవాడ రోడ్ మరియు వీర బ్రహ్మేంద్ర దేవాలయాల్లో ఉదయం నుండి సుప్రభాత సేవతో మొదలై స్వస్తి పుణ్యాహ వాచనం గౌరి, గణపతి పూజ, సర్వతో భద్రమండల రచన, కళష స్థాపన గావించి స్వామి మూలవిరాట్టుకు ఫల పంచామృత అభిషేకాదులు తో పాటు స్థాపిత దేవతా హవనాలు నిర్వహించారు. ఈ వైదిక క్రతువులను ఆయా దేవాలయాల అర్చకులు పాలెపు రామకృష్ణ శర్మ,చింత సునీల్ స్వామి, దేషముఖ్ ఫణీంద్ర, అరుణ్, శ్రీనివాస్,శ్రీధర్, సత్య నారాయణలు విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయాలలో అన్న ప్రసాద వితరణ గావించారు.

## వేములవాడ రాజన్నకు రికార్డు స్థాయి ఆదాయం



వేములవాడ ఏప్రిల్ 23 (ప్రజామంటలు): రాజన్న ఆలయానికి 2023-24 లో రూ. 119.72 కోట్ల రికార్డు స్థాయి ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది మేడారం జాతర రావడంతో ఆలయానికి భక్తుల తాకిడి పెరిగి మంచి ఆదాయం సమకూరిందని చెప్పారు. 2021-22 లో అత్యధికంగా రూ. 87.78 కోట్లు రాగా, ఈసారి ఆదనంగా రూ. 31 కోట్ల ఆదాయం వచ్చింది. హుండీ ద్వారా రూ. 32 కోట్లు, ప్రసాదాల ద్వారా రూ. 21 కోట్లు, టికెట్ల విక్రయంతో రూ. 22 కోట్లు సమకూరింది.



## సాయి బాబా ఆలయంలో పల్లకిసేవ, అన్నదానం

కొడిమ్యాల ఏప్రిల్ 23 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రములోని సాయిబాబా ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని సాయిబాబా ఆలయంలో పూజలు, పల్లకి సేవ నిర్వహించారు.అనంతరం 400 మందికి బొమ్మ వేణు, లక్ష్మి కుటుంభం అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు గుండేటి రమేష్ ఎల్లం శ్రీనివాస్, ఏనుగు ఆదిరెడ్డి, నారకట్ల మహిపాల్, చిట్యాల పెల్లి కల్యాణ్, అగంతం మోహన్, బైరీ సురేందర్, ఆలయ పూజారి నాగరాజు శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 4 రోజుల జైలు శిక్ష

జగిత్యాల ఏప్రిల్ 23 (ప్రజామంటలు): పట్టణంలోని హనుమాన్ వాడకు చెందిన కొంద్ర కళ్యాణ్ (30) మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడంలో ట్రాఫిక్ ఎస్.ఐ. రామచంద్రం కేసు నమోదు చేసి సంబంధిత కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి నాలుగు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది. ఇలా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారు. కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్ఐ సూచించారు.

## విమర్శించడానికి ఎలాంటి అంశం దొరకక అభ్యర్థిని మారుస్తున్నారని దుష్ప్రచారం

### మాదిగ సోదరులు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయద్దు

### ఒకే కుటుంబానికి మూడు టికెట్లా!? : మందకృష్ణ మాదిగ



పెద్దపల్లి ఏప్రిల్ 23 (ప్రజామంటలు): పెద్దపల్లిలో జరిగిన నేతకాని -మాదిగల ఆత్మీయ సమ్మేళ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పెద్దపల్లి పార్లమెంటులో నేతకాని సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువగా ఉన్నారని గుర్తించి, గోమాస శ్రీనివాస్ కి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టడం జరిగిందని ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నేతకాని సోదరులు, మాదిగ సోదరులు శ్రీనివాస్ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.గతంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఒక మహిళను నిలబెట్టి ధనవంతుడైన వెంకటస్వామిని ఓడించిన చరిత్ర మనకున్నదని, ఇప్పుడు మాదిగ నేతకాని ఓట్లు సుమారుగా 4 లక్షలు ఉన్నాయని, గంపగుత్తగా బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కి పడితే మనం సులభంగా గెలవచ్చని, దీనికోసం ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్త, నేతకాని సోదరుడు పట్టుదలతో పని చేయాలని అన్నారు. గోమాస శ్రీనివాస్ ని విమర్శించడానికి ఎలాంటి అంశం దొరకక అభ్యర్థిని మారుస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని, శత్రువు చేసే దుష్ప్రచారాలను ఎవరు కూడా నమ్మొద్దని,బీజేపీ శ్రేణులు అయోమయానికి గురి కావద్దని, బీఫామ్ తీసుకొచ్చే బాధ్యత నాది అని మందకృష్ణ మాదిగ తెలిపారు.ప్రతి నేతకాని సోదరుడు మాదిగ సోదరుడు అవసరమనుకుంటే తన సొంత ఖర్చులతోనే శీనన్న గెలుపు కోసం పని చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క ఎంపీ స్థానం కూడా కేటాయించకుండా మోసం చేసిందని, కచ్చితంగా మాదిగ సోదరులు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయద్దు అని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే దళితుల్లో ఉన్న అన్ని వర్గాల వారికి వారి జనాభా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కుతాయని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసం చేసిందని, భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఎస్సీ వర్గీకరణ చేసి దళితులకు న్యాయం చేస్తానని చెప్పారని, మాదిగ సోదరులందరూ బిజెపి పార్టీకి మద్దతుగా నిలవాలని, గొమాస శ్రీనివాస్ కి గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.బిజెపి మూడోసారి గెలిస్తే రిజర్వేషన్ తొలగిస్తున్నారని, కాంగ్రెస్, ఇతర పార్టీలు విష ప్రచారం చేస్తున్నాయని, నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రిజర్వేషన్లను పెంచి అగ్రవర్ణాలలో ఉన్నటువంటి పేదలకు కూడా రాజ్యాంగ పలాలు అందాలని 10% రిజర్వేషన్ కేటాయించారని తెలిపారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం ఒక కుటుంబానికి ఒకటే టికెట్ అని ప్రకటించిన మీరు (కాంగ్రెస్ పార్టీ ) పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఒకే కుటుంబానికి మూడు టికెట్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.

## విద్యార్థులు భవిష్యత్తులో సమజాసేవ చేసే స్థాయికి ఎదగాలి

### ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు - సూర్య గ్లోబల్ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు




జగిత్యాల ఏప్రిల్ 23 (ప్రజామంటలు): విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవచేసే స్థాయికి ఎదిగి తల్లితండ్రులు, గురువులకు పేరు తీసుకురావాలని ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు సూర్య గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ బోయినిపెల్లి శ్రీధర్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలో సూర్య గ్లోబల్ స్కూల్ లో "సూర్య షైనింగ్ మూమెంట్స్ 2024" (కల్చరల్ మీట్) నిర్వహించిన కార్యక్రమం ఆద్యంతం విద్యార్థుల కేరింతలతో అట్టహాసంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి శ్రీధర్ రావు, డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, మౌనికా రావు లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయినిపెల్లి శ్రీధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు నేటి సమాజంలో సెల్ ఫోన్, టీవీ లకు బానిస కాకుండా, తల్లిదండ్రులు చెప్పిన మాటలు వింటూ, గురువులు చూపిన దారిలో నడుస్తూ, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నేటి పోటీ ప్రపంచంలో పిల్లలకు సరైన శిక్షణ ఇస్తూ, సత్ఫలితాలు వచ్చే విధంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. అదేవిధంగా స్పోర్ట్స్ లో అకడెమిక్స్ లో, ఇతరత్రా కరిక్యులర్ ఆక్టివిటీస్ లో మన సూర్య పిల్లలు భయం లేకుండా ముందుండడం చాలా అభినందనీయమన్నారు., ఇందులో ముఖ్యంగా శివతాండవం, బాల రామాయణం, అమ్మ గొప్పతనం తెలిపే నాటిక, రైతులు , సైనికుల గొప్పతనాన్ని చూపిస్తూ చేయబడిన డాన్స్ లు ఆహుతులను ఎంతగానో అలరించాయి.,

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, బోయినిపెల్లి శ్రీధర్ రావు-రజిత, బియ్యాల హరిచరణ్ రావు, జువ్వాడి మౌనికాహరిచరణ్ రావు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కన్నతల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకులు

వేలేరు ఏప్రిల్ 23 (ప్రజామంటలు): హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచార గ్రామంలో దారుణం. అన్నదమ్ములు భూమి పంచాయతీ విషయంలో తల్లి గొనెల గట్టమ్మ ను ఇంటిలో నుండి చిన్న కొడుకు గొనెల సుధాకర్ గెంటివేశారు. గొనెల గట్టమ్మను పరామర్శించిన మాజీ సర్పంచ్ రవీందర్. న్యాయం జరిగే వరకూ గొనెల గట్టమ్మ కు తోడుగా ఉంటా అని హామి ఇచ్చాడు. ఇద్దరు కొడుకులు, నలుగురు బిడ్డలు ఉన్నారని సమాచారం వేలేర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని తల్లి గొనెల గట్టమ్మ అన్నారు.



## మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా హన్మాన్ జయంతి

సికింద్రాబాద్ ఏప్రిల్ 23 ( ప్రజామంటలు):



శ్రీ హన్మాన్ జయంతి పర్వదిన వేడుకల సందర్భంగా మంగళవారం బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్ శ్రీభ్రమరాంభ శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జీ. శ్రీరాములు, ఈవో జ్యోతి, శివానందస్వామి, రాజు స్వామి, సురేశ్ పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేయకుంటే తీవ్ర పరిణామాలు

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట ఏప్రిల్ 23 (ప్రజామంటలు):



చేనేత ఉత్పత్తిదారుల పరిస్థితి చూస్తే మనసు చలించి పోతుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని చేనేత సొసైటీని మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ . జమ్మికుంట పట్టణంలోని చేనేత సొసైటీ పర్యవేక్షణకు వస్తే సుమారు రూ,80 లక్షల స్టాక్ మిగిలి ఉందని గుర్తించినట్లు చెప్పారు. దీంతో పాటు హుజురాబాద్ నియోజకవర్గంలో అన్ని సొసైటీలను కలుపుకొని సుమారు రూ.6 కోట్ల స్టాకు కొనుగోలు చేయకుండా మిగిలి ఉందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రూ.15 కోట్ల వరకు స్టాక్ ఉందని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జిల్లాలోని చేనేత వస్త్రాలను మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేనేత కార్మికులకు అండగా ఉండి వారి ఉత్పత్తి చేసిన స్టాక్ మొత్తం కొనుగోలు చేసి వారి జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. చేనేత కార్మికులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబానికి ఐదు లక్షల బీమా కూడా కేసీఆర్ పాలనలో ఇచ్చారని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో చేనేత కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చేనేత కార్మికుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు. చేనేతకు సంబంధించిన మంత్రికి కూడా కనీసానికి వారి బాధల పట్ల అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.

## సంప్రదాయ రీతిలో హనుమజ్జయంతి వేడుకలు

### (రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురి ఏప్రిల్ 23 (ప్రజామంటలు):





తెలంగాణ లోని ప్రాచీన పుణ్య క్షేత్రాలలో నొకటియై, పవిత్ర గోదావరీ నదీ తీరాన వెలసి, పలు దేవాలయాల సముదాయంతో అలరారుతున్న పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రంలో మంగళ వారం హనుమజ్జయంతి వేడుకలు సంప్రదాయ రీతిలో జరిగాయి. అంజనీ పుత్రుడైన మారుతి శరణు ఘోషలు, జయజయ ధ్వనాలు, భగవన్నామ స్మరణలు, భక్తి సంగీతాలు, వేద మంత్రాలతో సనాతన క్షేత్రంలో భక్తి పారవశ్యం పొంగి పొర్లింది. ఉదయాత్పూర్వం ప్రత్యేకించి హన్మాన్ దీక్షాపరులు పవిత్ర గోదావరిలో మంగళ స్నానా లను ఆచరించి, నదీతీరాన గోదా వరీ భద్రానదీసంగమ స్థానాన వెలసిన దక్షిణాభిముఖుడైన భక్తాంజనేయ స్వామిని దర్శించు కున్నారు.

చారిత్రిక, పౌరాణిక నేపథ్యాన్ని కలిగిన ఈ ఆలయంలో హనుమజ్జయంతి సందర్భంగా ఉదయం ఆరు గంటలనుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, మన్యుసూక్త సంపుటి, సుందరాకాండ పారాయణాది ప్రత్యేక పూజలను అనువంశిక అర్చకులు మధ్వాచారి రాంకిషన్ శర్మ, పవన్ కుమార్ ఆధ్వర్యంలో సాంప్రదాయ వేదోక్త రీతిలో నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాంతర్గత ఆంజనేయస్వామి ఆలయంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , దేవస్థానం కార్యనిర్వహణా ధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ ముత్యాల శర్మ, ప్రవీణ్ కుమార్, ఉపప్రధాన అర్చకులు నేరెళ్ళ శ్రీనివాసాచార్య, స్థానిక వేదపండితులు, అర్చకులు వొద్దిపర్తి నరసింహ మూర్తి , కళ్యాణ్ కుమార్ , నంబి అరుణ్ కుమార్, బొజ్జ రమేశ్ శర్మ, రాజగోపాల్ , అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. అలాగే చింతామణి చెరువు కట్ట సమీపాన అంజన్న సన్నిధిలో వేదవిదులు, కలశ గణపతి పూజ, పుణ్యాహ వాచనం, పురుష సూక్త, షోడశోపచార పూజలు, రుద్రా భిషేకం, మన్యుసూక్త, పురుషసూక్త, లక్ష్మీసూక్త పంచోపనిషత్ యుక్త అభి షేకాలు, అష్టోత్తరశతి నామార్చనలు, సుందరాకాండ పారాయణాలు, సప్తహారతులు, మంత్రపుష్పాది కార్యక్రమాలను నిర్వహించారు. ఉపవాస దీక్షాదక్షులైన హన్మాన్ భక్తులు దేవస్థానంలో దర్శనాలు చేసుకుని, ప్రసాదాలనుకొని, పరమాన్నాలుగా గ్రహించారు. రామమందిరంలో తాడూరి రఘునాథ్ శర్మ,, బలరాం శర్మ సాంప్రదాయ పూజనొనరించారు.

## నరసింహుని సన్నిధిలో దేవాదాయ కమిషనర్ హన్మంత రావు

(రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురి ఏప్రిల్ 23 (ప్రజామంటలు):




ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానాన్ని మంగళ వారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఎం. హనుమంతరావు దర్శించుకున్నారు .దేవస్థానం సాంప్రదాయ ప్రకారం ఈఓ శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికారు. ఆయన పేరున గోత్ర నామ యుక్త ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం గావించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేషవస్త్రం ప్రసాదం చిత్రపటం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సూపరింటెండెంట్ కిరణ్ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నుంభి శ్రీనివాసాచార్యులు, మరియు సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు. అనంతరం కమీషనర్ హన్మంత రావు దేవస్థానంలో భోజనం చేశారు. భోజనం గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు.

## వినయానికి ప్రతీక ఆంజనేయుడు

జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజామంటలు):



ఆంజనేయుడి వినయం ముందు, ఎవరైనా తల వంచవలసిందే, నేర్చుకోవాల్సిందే! ఇప్పుడు చెప్పబోయే విషయం గమనిస్తే నేటి మనుషులు ఆశ్చర్యపోక తప్పదు. లంకలో సీతమ్మను కలుసుకొన్న తర్వాత సీతమ్మ ఇలా అన్నారు " హనుమా! నీవు ఎంత బలవంతుడివి. ఇంత సముద్రాన్ని నువ్వొక్కడివే దాటి ఇక్కడికి రాగలిగావు" అంది. ఇలాంటి మాటే గనుక నేటి పిల్లలతో కానీ, పోటీలలో పాల్గొని కొద్దిగా బాగా ప్రదర్శన ఇచ్చిన పోటీదారుతో కాని అంటే, ఉద్రేకంతో ఎంతగా అరుస్తారో, ఎంత అహంకరిస్తారో టీవీ లలో మనం చూస్తూనే ఉన్నాం. కాని ఇక్కడ హనుమంతుడు చూపిన వినయం చూస్తే నేటి సమాజం ఆశ్చర్యపోక మానదు. అప్పుడు సీతమ్మ తల్లితో హనుమంతుడన్నాడు, " అమ్మా! మా సైన్యంలో నాతో సమానమైన బలవంతులూ, నా కన్నా అధికులూ ఐన వారు ఉన్నారు. అంతేకాని, నాకన్నా తక్కువ వారు లేరు. ఒక ఇంట్లో ఆడవారికి ఏదైనా కబురు చేయడానికి ఒక పిల్లవాడినో, ఇంట్లో అందరికన్నా తక్కువ వారినో పంపిస్తారు. అంతేకాని పెద్దవారు రారు కదా అమ్మా!". హనుమంతుడు ఎంత బలవంతుడో మనకు తెలుసు. ఎవరూ రాలేకనే కదా హనుమంతున్ని పంపింది. కానీ, హనుమంతుని వినయం ఎంతగా ఉందో చూసారా? కనీసం, అలాంటి వినయాన్ని ఊహించగలమా? ఇప్పుడు చెప్పండి నేటి యువత కానీ, సమాజం కానీ, చదువుకొన్న, చదువుకుంటున్న విద్యార్థులు కానీ ఎంత వినయం నేర్చుకోవాలో!!

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

### సామాన్య భక్తులతో కలిసి భోజనం చేసిన అడ్లూరి

జగిత్యాల జిల్లా ప్రతినిధి/ వెల్గటూర్ ఏప్రిల్ 23 (ప్రజామంటలు):





వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి వారి దేవాలయాన్ని దర్శించుకొని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం గొడిసెలపేట గ్రామంలో శ్రీదేవి, భూదేవి సహిత చెన్న కేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు మరియు జాతర సందర్భంగా మంగళవారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సామాన్య భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి భర్త అడువాల లక్ష్మణ్.

## బాలిక సంరక్షణ పథకం గురించి కలెక్టర్ కు మనవి చేసిన కౌన్సిలర్ జయశ్రీ

జగిత్యాల ఏప్రిల్ 23 (ప్రజామంటలు):


ధృవపత్రం

2005 సం. లో వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయంలో ప్రభుత్వం ఆడపిల్లల సంరక్షణ కొరకు బాలిక సంరక్షణ పథకాన్ని ప్రవేశ పెట్టి ఒక్క ఆడపల్ల ఉన్న వారికి ఆడపిల్ల పేరు మీద ఒక లక్ష రూపాయలు 18 సం. నిండిన పిదప అందేటట్లు ఎల్.ఐ.సి. బాండ్లను, ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారికి 18 సం. నిండిన తర్వాత 30 వేలు 30 వేలు వచ్చే విధంగా బాండ్లను ఇవ్వడం జరిగింది. ఈ డబ్బులు పిల్లల పెళ్ళిళ్లకు, చదువుల కొరకు ఇవ్వగా ఇప్పుడు కొంత మంది పిల్లల బాండ్ల మెచ్యూరిటి పూర్తి అయిన కూడ డబ్బులు ఇవ్వడం లేదు. ఈ బాండ్లు కూడ ఆడపిల్ల పేర్ల మీద ఇవ్వటం జరిగింది. ఈ డబ్బుల కొరకు తల్లి తండ్రులు ఐ.సి.డి.ఎస్. ఆఫీస్ చుట్టూ, ఎల్.ఐ.సి. ఆఫీస్ చుట్టూ తిరిగి ఎటువంటి ప్రయోజనం లేదు. మీరు ఎన్ని సార్లు తిరిగిన మేము డబ్బులు ఇవ్వలేము అని ఐసీడీఎస్ ఆఫీస్ వారు, ఎల్.ఐ.సి. ఆఫీస్ వారు సమదానం చెప్పటం వల్ల తల్లి తండ్రులు చాలా ఇబ్బంది పడుతున్నారు. డబ్బులు ఎందుకు రావడం లేదు అని మేము అధికారులను అడిగిన సందర్భంలో ప్రభుత్వం వారు ఎల్.ఐ.సి. వారికి చెల్లించాల్సిన రూపాయలు చెల్లించక పోవడం వల్ల అని తెలిపిన దృష్ట్యా మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎల్.ఐ.సి. వారికి డబ్బులు కట్టే విధంగా ప్రభుత్వానికి లేఖ రాసి తల్లి, తండ్రుల ఆందోళన తీర్చగలరని, తల్లి తండ్రుల అందరి పక్షాన జిల్లా కలెక్టర్ కు జగిత్యాల మున్సిపల్ 35 వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ మనవి చేశారు.

## హనుమాన్ జయంతి వేడుకలు

### 108 కళశాలలోని గంగా జలాలతో శ్రీ అభయాంజనేయ స్వామికి అభిషేకం

జగిత్యాల ఏప్రిల్ 23 (ప్రజామంటలు):



జిల్లా కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలలో భాగంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణము, స్వామి ఉత్సవ మూర్తులకు అభిషేకం జరిపి ప్రత్యేక అలంకరణ చేశారు. 108 కళశాలలో గంగా జలం నింపి 11 రోజుల పాటు పూజలు జరిపి ఈ రోజు 108 కళశాలలోని గంగా జలాలతో స్వామికి అభిషేకం జరిగింది. ప్రముఖ జ్యోతిష్య, వాస్తు, పౌరాణిక, వేధ, పండితులు శ్రీమాన్ నంబి వేణు గోపాల ఆచార్య కౌశిక మంగళా శాసనాలతో, ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ శర్మ, ప్రముఖ పౌరాణిక వేద పండితులు సభాపతి బ్రహ్మశ్రీ తీగుల్ల విషు శర్మ కార్య క్రమ క్రతువు నిర్వచించారు. ఈ కార్య క్రమంలో బట్టు సుధాకర్, వీరబత్తిని శ్రీనివాస్, కొత్త మోహన్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, కొత్తపెల్లి శ్రీనివాసు, కొత్తపెల్లి నాగ భూషణం, కె.ఎల్.వి. కృష్ణ, నూనె రాధ, క్రిష్ణ, అనంతుల ప్రేమ్, రావికంటి రాములు, బోనగిరి వాసు, మానుక సంతోష్, పూటూరి ఉమాపతి, కృష్ణా రెడ్డి, ఎర్ర రంజిత్, జైశెట్టి రాజశేఖర్ భక్తులు, మాతలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు అందరి బాధ్యత

### స్వీప్ జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి మదన్ మోహన్

జగిత్యాల ఏప్రిల్ 23 (ప్రజామంటలు):





ఓటు హక్కు అందరి బాధ్యతగా గుర్తించాలని స్వీప్ జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి మదన్ మోహన్ అన్నారు. మంగళవారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సమావేశ హాలులో జగిత్యాల నియోజకవర్గ సీనియర్ సిటిజెన్లకు,దివ్యంగులకు లోక సభ ఎన్నికల సందర్భంగా ఓటింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్లకు గుర్తింపు కార్డులు జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ,జిల్లా అసిస్టెంట్ స్వీప్ అధికారి మదన్ మోహన్ లు అందజేశారు. అనంతరం స్వీప్ అసిస్టెంట్ జిల్లా అధికారి మదన్ మోహన్ మాట్లాడుతూ.... సమాజంలో ఓటు ప్రాధాన్యత తెలుపాల్సిన బాధ్యత సీనియర్ సిటిజెన్లపై ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 85 ఏళు నిండిన వయోధికులకు ,40 శాతం అంగవైకల్యం ఉన్న వారికి ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం ఎన్నికల కమిషన్ కల్పించిందని,వారు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. జిల్లా ఎన్నికల నోడల్ అధికారి చిధ్రు మాట్లాడుతూ.... ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ.... సీనియర్ సిటీజేన్స్ కు కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్, మండల, గ్రామ కేంద్రాల్లో ఓటింగ్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా మన్నారు. తమ అసోసియేషన్ ప్రతినిధులు ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 85 ఏళ్ల వృద్ధులు 100 శాతం ఇంటి నుంచే ఓటు వేయుటకు అవగాహన కల్పిస్తూ ఫారమ్ లు నింపించి రిటర్నింగ్ అధికారులకు అందజేస్తున్నామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బి. వాణిశ్రీ, సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, మహిళా కార్యదర్శి గంగం జలజ, దివ్యంగుల జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఫీల్డ్ అధికారి కొండయ్య, సూపరెండేంట్ చంద్రమోహన్, వివిద మండలాల, గ్రామాల సీనియర్ సిటీజేన్స్, దివ్యంగుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి వారికి రుద్రాభిషేకం, మన్యసూక్తం, సుందరాకాండ పారాయణం

జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజామంటలు):



శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానమునకు అనుభంద దేవాలయమైన శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానములో అలాగే శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానములోగల ఆంజనేయస్వామి వారికి రుద్రాభిషేకం, మన్యసూక్తం, సుందరాకాండ పారాయణం లతో ప్రత్యేక పూజలు, హరతి, మంత్రపుష్పం కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముత్యాల శర్మ , పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు వొద్దిపర్తి నరసింహమూర్తి, కళ్యాణ్ కుమార్, నంబి అరుణ్ కుమార్, విశ్వనాథ శర్మ, కార్తీక్, బొజ్జ సంపత్ కుమార్, సంతోష్ కుమార్, రాజగోపాల్, అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజామంటలు):



హనుమాన్ జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణ మంచి నీళ్ళ బావి దగ్గర శ్రీ గుండు అభయాంజనేయ స్వామి దేవాలయంలో, జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, హనుమాన్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలు



గొల్లపల్లి ఏప్రిల్ 23 (ప్రజామంటలు):
గొల్లపల్లి మండలం రాఘవపట్నం లోని శ్రీ గుండు ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆంజనేయ స్వామికి హనుమాన్ దీక్ష స్వాములు పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేయగా, అర్చకులు అంజయ్య ఆధ్వర్యంలో ఆలయంలో పూజలు నిర్వహించి హెూమం కాల్చారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. అల్లుబండ వద్ద భక్తులు తమ అదృష్టాన్ని పరిక్షించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, గ్రామం నుండి ఆలయం వరకు రెండు కిలోమీటర్లు ఉండగా భక్తులకు పోవడానికి ఇబ్బందులు కలుగకుండా మాజీ సర్పంచ్ అరవింద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్ ఉచిత ఆటో సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్,ఆలయ కమిటీ అధ్యక్షులు మోహనరెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనాడు బాండ్ పేపర్ రాసి ఇచ్చి హనుమంతుని పాదాల సాక్షి అన్నారు జీవన్ రెడ్డి

**6 గ్యారంటీ లు ఎప్పుడు పూర్తి చేస్తారు**

**2 వేల నుండి 4 వేల పెన్షన్ ఇస్తామని ఏమైంది**

**ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్**





జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 (ప్రజామంటలు):
జగిత్యాల బి అర్ ఎస్ పార్టీ కార్యాలయం మోతే రోడ్డు లో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నేడు ఎన్నికల్లో కుల మతాల తో పాటు దేవుళ్ళను లాగుతూ నాడు నవంబర్ 27 న ఆలయంలో బాండ్ పేపర్, ఆరు గ్యారంటీ లో మోసం,మహా లక్ష్మి పథకం. 2500, గ్యాస్ సిలిండర్, ప్రజల, ప్రయాణికులకు అనుగుణంగా బస్ లు పెంచక పోగా భద్రాచలానికి బస్ బంద్ అయింది. ఫ్రీ బస్ ఒక మోసం, రైతు దేశానికి వెన్నెముక,రైతు భరోసా ఎకరా 15 వేలు ఇస్తామని, కౌలు రైతులకు 12 వేలు ఇస్తామని, రైతు బందు పథకం కార్యక్రమం ప్రారంభంలో ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ కౌలు రైతులు పై ప్రశ్నించారు. రైతు భరోసా కూడా ఒక మోసం, ప్రతి పంటకు క్వింటాల్ కి 500 మోసం మరో మోసం కాగా 420 వాగ్దానాలు ఇచ్చి మక్కలు, కందుకి, మిర్చి, వడ్ల కు ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదు. బాండ్ పేపర్ రాసి ఇచ్చి హనుమంతుని పాదాల సాక్షి గా అని జీవన్ రెడ్డి ఆనాడు చెప్పారు. బిసి 5 దళితుల 6 కోట్లు, 4 లక్షల ఇండ్లకు, 7 వేల కోట్లు బడ్జెట్ ఏమైంది, యువ వికాసం కింద 5 లక్షల విద్య భరోసా కార్డు,ప్రతి మండలానికి ఇంటర్ నేషనల్ స్కూల్, 100 రోజుల్లో 2 వేల నుండి 4 వేల పెన్షన్ ఇస్తామని ఏమైంది అని సంజయ్ కుమార్ అన్నారు. కెసిఆర్ 200 నుండి 2వెలు కు పెంచారు. ప్రతి పక్షం లో ఉండి ప్రజల పక్షాన నేను ప్రశ్నిస్తున్న అని,6 గ్యారంటీ లు ఎప్పుడు పూర్తి చేస్తారు. హనుమాన్ దీక్ష పరుల ర్యాలి లో కూడా పాల్గొన్నారు. హనుమంతుని సాక్షి గా బాండ్ పేపర్ రాసిచ్చారు మీరు. నేను ప్రజలు ఆశీస్సులతో రెండవ సారి ఎమ్మెల్యే గెలిచాను. జీవన్ రెడ్డి ని గౌరవిస్తాం కానీ దేవుని సాక్షి గా ప్రమాణం చేసి మాట తప్పడం, బిజెపి అరవింద్, జీవన్ రెడ్డి ని ప్రజలు ఓట్ల రూపంలో బుద్ధి చెప్పాలి అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మైనార్టీ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, జడ్పీటీసీ మహేష్,మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, కౌన్సిలర్ క్యదాసు నవీన్, సోషల్ మీడియా అధ్యక్షులు అలిశెట్టి వేణు, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ బిక్షపతి, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ భాజపా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎర్రగొళ్ల రాజు యాదవ్ ఎన్నిక



ఎల్కతుర్తి ఏప్రిల్ 23 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామం నుండి హనుమకొండ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనందుకు, నా ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అందరు కలిసి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు ఇలాంటి పదవులు ఇంకెన్నో రావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు అందరికీ ఎర్రగుళ్ల రాజు యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.



**ఎండపల్లి మండలం గోడిసెల పేట గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం సందర్భంలో కల్యాణ లక్ష్మీ సంతకం కోసం ఎమ్మెల్యే ని కోరిన సామాన్యుడికి సత్వరమే సంతకం చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్. వారికి కృతజ్ఞతలు.**

## అమ్మక్కపేట్ అభయాంజనేయ స్వామి జన్మదిన వేడుకలు పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 23 (ప్రజామంటలు):
ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక పేట గ్రామంలో అభయ ఆంజనేయస్వామి జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, అధ్యక్షులు గూడా శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దుదిగం గంగాధర్, జెట్టి లింగం, దేవెందర్, సుదర్శన్, జీవన్,ఎలాల వెంకట్ రెడ్డి, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి, బద్దం రాకేష్ రెడ్డి, కొమ్ముల రాజేందర్ రెడ్డి, ప్రమోద్, సంజయ్, క్యాతం తిరుపతి రెడ్డి, నల్ల రమేష్, పురుషోత్తం, గడ్డం శంకర్ రెడ్డి, గంగాధర్, శంకర్ లు పాల్గొన్నారు.

## అంజనేయస్వామి జయంతి మహెూత్సవాలు, ఎడ్లబండ్ల పోటీలు



గొల్లపల్లి ఏప్రిల్ 23 (ప్రజామంటలు):
ఆంజనేయస్వామి చిన్న జయంతి వేడుకలు గొల్లపల్లి మండల వ్యాప్తంగా ఆలయాల్లో ఘనంగా నిర్వహించినారు. ఆలయంలో హనుమాన్ దీక్షపరులు రామనామ స్మరణతో ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన్నారు. గోవిందుపల్లె గ్రామలో అలయం ఆధ్వర్యంలో జయంతి సందర్భంగా ముఖ్య అతిథులుగా జడ్పిటిసి గోస్కుల జలంధర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు హెూరాహెూరిగా కొనసాగినాయి. ఆలయం నిర్వాహకులు జెండా ఊపి ఎడ్ల బండ్ల పోటీలను ప్రారంభించగా మొదటి బహుమతి గెలుపొందిన వారికి దాతలు కోట సంతోష్ అర్చన 2.5 గ్రాముల బంగారం ద్వితీయ బహుమతి గెలుపొందిన వారికి రెవెళ్ల చంద్రయ్య, 100 గ్రాముల వెండి, మూడో బహుమతి గెలుపొందిన వారికి లింగంపెల్లి ప్రవీణ్ కలమడుగు తిరుపతి 60 గ్రాముల వెండిని అందించగా విజేతలకు దాతలు ఇచ్చిన బహుమతులను నిర్వాహకులు అందించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష పరులు, ఆలయ కమిటీ, మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పులమ్మ ఆలయం వద్ద అంజన్న జయంతి భక్తులకు అన్నప్రసాదం



సికింద్రాబాద్ ఏప్రిల్ 23 (ప్రజామంటలు):
శ్రీహన్మాన్ జయంతి సందర్భంగా బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయిగూడ శ్రీ ఉప్పులమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఓ.ఎస్. కిరన్, శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు మాజీ మంత్రి, ఎన్డీఎమ్ఏ మాజీ వైస్ ప్రెసిడెంట్ మర్రి శశిధర్ రెడ్డి హాజరై పూజలు చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ యువ మోర్చా నాయకులు మర్రి పురూరవరెడ్డి, నాయకులు గుంటి సత్యనారాయణ, చంద్రపాల్ రెడ్డి, రఘునాథ్ గౌడ్, మంచాల గోపి, అన్నెపాక స్వామి, దొండే సురేశ్, పార్శీ పరమేశ్, బొజ్జ నర్సింగ్ రావు, సగత్ వాళ్ వంశీ పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ లాంగ్వేజ్ క్లబ్ ఆధ్వర్యంలో గొల్లపల్లి ఆదర్శ పాఠశాలలో "ఆంగ్ల భాషా దినోత్సవం



గొల్లపల్లి ఏప్రిల్ 23 (ప్రజామంటలు):
"అంతర్జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవం" సందర్భంగా పాఠశాల ఇంగ్లీష్ లాంగ్వేజ్ క్లబ్ ఆధ్వర్యంలో "ఇంగ్లీష్ ఫెస్టివల్ 2023-24" ఘనంగా నిర్వహించారు ప్రస్తుత పోటీ ప్రపంచంలో అవసరమైన ఆంగ్ల బాష నైపుణ్యాలను అందించాలనే ఉద్దేశ్యంతో నిర్వహించిన పోటీలలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ప్రముఖ ఆంగ్ల రచయిత షేక్ స్పియర్ జయంతి మరియు వర్ధంతి అయిన ఎప్రిల్ 23ను అంతర్జాతీయ ఆంగ్ల భాష దినోత్సవంగా జరుపుకుంటారని, తమ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీషు స్పెల్ విజార్డ్, డ్రామాలో జిల్లాలో ద్వితీయ స్థానం పొందారని , స్టోరీ టెల్లింగ్ లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపారని గుర్తు చేస్తూ పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేసారు. విద్యార్థులకు స్పెల్ బీ, డిబేట్ , స్టోరీ టెల్లింగ్, కవితా రచన, జస్ట్ ఏ మినట్, వ్యాస రచన, పోస్టర్, గ్రీటింగ్,హ్యాండ్ రైటింగ్, ఈఎల్ఎమ్ తదితర పది అంశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ క్లబ్ కన్వీనర్ జి.వి.రమణ, విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు "ఇంగ్లీషు ఫెస్టివల్ " పోయెట్రీ మీటప్, తదితర ఆంగ్ల భాషా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి యేటా పది వేల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ తో పాటుగా వైస్ ప్రిన్సిపల్ కొంతం నగేష్, ఇంగ్లీష్ క్లబ్ కన్వీనర్ జి.వి. రమణ, ఇంగ్లీష్ క్లబ్ కో కన్వీనర్లు గొల్లపల్లి రాకేష్, భోగ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు ఎ. రాజేంధర్, యు. మురళీధర్, ఎం. పున్నం చందర్, డి. రవికుమార్, ఎన్. రవీంధర్, జి. అభిషేక్, ఎ. సంధ్యారాణి, జి. సంధ్య, కె. రమాదేవి, పి. హరిప్రియ, ఆర్. సంధ్య, అర్చన, అన్నపూర్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## అమీర్ పేట లో శ్రీ హన్మాన్ జయంతి వేడుకలు



సికింద్రాబాద్ ఏప్రిల్ 23 (ప్రజామంటలు): శ్రీ హన్మాన్ జయంతి వేడుకలు అమీర్ పేట డివిజన్ లోని పలు ఆలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమీర్ పేట లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హన్మాన్ జయంతి మండపం వద్ద రాష్ట్ర బీజేపీ యువ నాయకులు మర్రి పురూరవరెడ్డి, డివిజన్ బీజేవైఎం అద్యక్షులు దుర్గా ప్రసాద్, మహిళా మోర్చా అద్యక్షురాలు సౌజన్య లు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాస గౌడ్, సురేందర్ రెడ్డి, శ్రీకాంత్, కిట్టు, వికాస్, ఎన్. కిరణ్, సాయి ఉత్తేజ్ పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**హెూరెత్తిన జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలు**

**కీ.శే. చెన్నాడి జగన్నాథరావు జ్ఞాపకార్థం రూ. 1,00,016 అందజేత**





గొల్లపల్లి ఏప్రిల్ 23 (ప్రజామంటలు):
గొల్లపెల్లి మండల కేంద్రంలో శ్రీ భక్త ఆంజనేయ దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకల అర్చకులు తిరునహరి సత్యనారాయణ చే సామూహిక హనుమాన్ దండకం చాలీసా శ్రీరామ నామం ఆంజనేయ స్వామిని జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో హెూరెత్తించారు దీక్ష పరులచే గుడి చుట్టూ ప్రదక్షిణలు చేపిస్తూ ఆంజనేయ స్వామికి తమల పాకులు అరటి పళ్ళు తెల్ల జిల్లేడు మినప పప్పు గారెలు సిరా నైవేద్యం సమర్పించి పంచామృతాలతో అభిషేకం ప్రత్యేక పూజల చేసి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
హనుమాన్ జయంతి వేడుకలు సందర్భంగా శ్రీ భక్తాంజనేయ స్వామి హనుమాన్ వాడ దేవాలయ అబివృద్ధి నిమిత్తం కీ.శే. చెన్నాడి జగన్నాథరావు జ్ఞాపకార్థం చెన్నాడి సుమాంజలి కుమారుడు కోడలు చెన్నాడి ఉమేశ్వరరావు %-% కృష్ణవేణి మనుమడు, మనుమరాలు హన్మంతరావు, రుక్మిణి కుమారుడు కోడలు చెన్నాడి ఉపెంద్ర %-% సుహసిని మనుమడు, మనుమరాలు నీరజ, జగన్ రూ. 1,00,016 (ఒక లక్షా పదహారు రూపాయలు) అందించారు. వీరికి వీరి కుటుంబ సభ్యులకు అంజనేయ స్వామి కృపా కటాక్షాలు ఉండాలని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం హనుమాన్ వాడ ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు ఈ కార్యక్రమంలో మహిళలు, హనుమాన్ దీక్ష పరులు, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులకు కుల దూషణ నిర్మూలన చట్టం అమలు చేయాలి

**హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు జంపాల రితేష్**



ఇల్లందకుంట ఏప్రిల్ 23 (ప్రజామంటలు):
నాయి బ్రాహ్మణులంటే విఘ్నాణవంతులు జనాభా లో 50 శాతానికి పైగా ఉన్న బీసీ కులాలలో మొదటి 15 కులాల జాబితా లో నాయి బ్రాహ్మణ కులం ఒకటి మా జాతి నిష్పత్తి ప్రకారం రాజకీయ పార్టీలు మా వాటా మా కోట ప్రకారం కొన్ని స్థానాలను కేటాయించాలి. కానీ రాజకీయ పార్టీలు అలా చేయడం లేదు. గ్రామాలలో నివసించే వారికి విలువలు లేవు మా నాయి బ్రాహ్మణులను 'అరే మంగలోడ' అని చెడుగా దూషించడం, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మా నాయి బ్రాహ్మణులకు రక్షణ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపి మా నాయి బ్రాహ్మణులకు రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నీయేజకవర్గ అధ్యక్షులు, జంపాల రితేష్, ప్రధాన కార్యదర్శి, తూముల శ్రావణ్, కోశాధికారి, మురహరి రాజు గౌరవ అధ్యక్షులు సమ్మెట సదానందం, ఉపాధ్యక్షులు నారాయణదాసు కార్తిక్, సమ్మెట సారయ్య, బిజిగిరి శ్రీనివాస్ మొగిళిచర్ల రవి, ముఖ్య సలహాదారులు, కోత్వాల తిరుపతి, మురహరి అనిల్, శ్రీనివాస్ సమ్మెట అచ్యుత్, విజయగిరి మహేష్ పాల్గొనడం జరిగింది.

## టీఎన్జీవోల ఆధ్వర్యంలో కొండగట్టులో చలివేంద్రం ఏర్పాటు ప్రారంభించిన అదనపు కలెక్టర్ టి.ఎస్. దివాకర

కొండగట్టు ఏప్రిల్ 23 (ప్రజామంటలు):
భక్తులకు పండ్లు పంపిణీ చేసిన టీఎన్జీవో మరియు ట్రెస్సా నాయకులు కొండగట్టు దేవస్థానం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా టీఎన్జీవో మరియు ట్రెస్సా ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి భక్తులకు మంచినీరు,మజ్జిగ మరియు పండ్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ టి.యస్.దివాకర ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు మంచినీరు, పండ్లు మరియు మజ్జిగ అందించారు. మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు టీఎన్జీవో ఉద్యోగులను మరియు ట్రెస్సా ఉద్యోగులను అడిషనల్ కలెక్టర్ అభినందించారు. జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.మధుసూదన్ మరియు డిఎల్పిఒ కనకదుర్గ కార్యక్రమానికి విచ్చేసి చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు ఉద్యోగ సంఘ నాయకుల ను అభినందంచారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ మరియు ట్రెస్సా జిల్లా అధ్యక్షులు ఎండి. వకీల్ ఆధ్వర్యంలో నాయకులు మరియు ఉద్యోగులు పాల్గొని భక్తులకు చలివేంద్రం ద్వారా సేవా కార్యక్రమాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్ రెడ్డి, ట్రెస్సా జిల్లా కార్యదర్శి నవీన్, తాసిల్దార్లు మునిందర్, కృష్ణచైతన్య, కృష్ణ, వరప్రసాద్ మరియు టిఎన్జిఒ నాయకులు సాహెద్ బాబు, రవీందర్, ఉమాపతి, మమత, రాములు, రాజేశం, మెహమూద్, కుమారస్వామి, సంపత్, సుగుణాకర్, మధుకర్, మహేందర్, సునీత్, హరి ప్రసాద్, సురెందర్, ప్రసాద్, ఖాజీం, రాజశ్రీ మల్యాల, కొడిమ్యాల మండల ఉద్యోగులు పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి కి కట్టుదిట్టమైన భద్రత

**సీసీ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ**

**కాలి నడకన వచ్చే భక్తులకు రోడ్లపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా**

**బ్యాగులకు, జెండాలకు రేడియం స్టిక్కర్ల ఏర్పాటు**

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్**

జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజామంటలు):



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే మహోత్సవాల కు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు, దీక్ష పరులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది భక్తులతో స్నేహపూర్వకంగా ఉండాలని అన్నారు.హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలినడకన కొండగట్టుకు వచ్చే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టికర్స్ ను వారి బ్యాగులకు, జెండా కు అంటించడం జరిగింది. రోడ్డు కు ఇరువైపులా నడుస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని వాహానాలను గమనిస్తూ తమ యొక్క గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.అనంతరం ఆలయ పరిసరాల్లో, మాలా విరమణ, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.ఎస్పీ వెంట అదనపు ఎస్పి లు వినోద్ కుమార్, భీమ్ రావు, డిఎస్పి లు రఘుచంధర్, ఉమామహేశ్వర రావు, యస్.బి. ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు, సి.ఐ. రవి, ఎస్.ఐ. లు ఉన్నారు.

## పొన్నం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని 50 కిలోల బియ్యం రూ. 5000 సహాయం అందించిన తంగళ్ళపల్లి రమేష్.

ఎల్కతుర్తి ఏప్రిల్ 23 (ప్రజామంటలు):



ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన లకుమ లచ్చుమ్మ కుటుంబాన్ని పరామర్శించిన పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యంతో పాటు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడమైనది. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ ఆ భగవంతుడు పేదలకు తోచిన సహాయం చేయడం కోసం నన్ను నడిపిస్తున్నాడని ఎల్కతుర్తి మండలంలోని ప్రతి పేద కుటుంబాలకు అండదండగా పొన్నం యువసేన ఉంటుందని చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడు వారి కుటుంబాలకు ధైర్యాన్ని ప్రసాదించాలని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ ఓబిసి మండల అధ్యక్షులు గౌడిశాల నరేష్ గౌడ్, మండల మాజీ యూత్ అధ్యక్షులు అంబాల స్వామి, ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ కుమార్, పాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బన్సీలాల్ పేట లో ఘనంగా హన్మాన్ జయంతి

సికింద్రాబాద్ ఏప్రిల్ 23 (ప్రజామంటలు):



సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట్ డివిజన్ జబ్బర్ కాంప్లెక్స్ వద్ద లిటిల్ స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హన్మాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత 15 ఏళ్లుగా ఏర్పాటు చేస్తూ వస్తున్న హనుమాన్ శోభాయాత్ర స్వాగత వేదిక వద్ద ఈ సారి కూడ శ్రీసీతారామాంజనేయస్వామి విగ్రహాలను నెలకొల్పి, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్బంగా నిర్వహించిన శోభయాత్ర అందరిని ఆకట్టుకుంది. జై శ్రీరామ్...జై హన్మాన్ నినాదాలతో హెూరెత్తించారు. కార్యక్రమంలో కమిటీ అద్యక్షులు కొంగరి సతీష్, నాయకులు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా మండిపోతున్న ఎండలు

**ఉదయం నుంచే భగభగమండిపోతున్న భానుడు**

**ఎనిమిది రోజుల పాటు వేడి తరంగాలు ఉండే అవకాశం**

**భారత వాతావరణ శాఖ పలు హెచ్చరికలు జారీ**

న్యూఢిల్లీ,ఏప్రిల్23 (ప్రజామంటలు):

దేశ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. బయటకు రావాలంటేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు భగభగమండిపోతున్నాడు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా మరికొన్ని హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే ఐదు రోజుల్లో దేశ వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ఎండతో పాటు వేడి గాలులు వీస్తాయని తెలిపింది. ప్రధానంగా పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార?ండ్, బీహార్‌లోని పలు ప్రాంతాల్లో వేడి పరిస్థితులు కొనసాగుతాయని వెల్లడించింది. ఇక గాలిలో అధిక తేమ కారణంగా కోస్తా ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కర్నాటక, గోవా, కేరళ, పశ్చిమ బెంగాల్, బీహార్‌లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించింది. ఏప్రిల్ 23 తేదీలో తూర్పు మధ్యప్రదేశ్‌లో రాత్రి ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా ఉంటుందని వెల్లడించింది. అయితే రాత్రి పూట ఉష్ణోగ్రత ప్రమాదకరమని.. శరీరం చల్లబడేందుకు అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎనిమిది రోజుల పాటు వేడి తరంగాలు ఉండే అవకాశం ఉందని ఐఎండీ చెప్పింది. సాధారణంగా నాలుగు నుంచి ఎనిమిది రోజులతో పోలిస్తే మొత్తం ఏప్రిల్-జూన్ కాలంలో 10 నుంచి 20 రోజుల పాటు వేడిగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 6.4 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉన్నప్పుడు తీవ్రమైన వేడి తరంగాలు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, విదర్భ, మరత్వాడా, బీహార్, జార?ండ్‌లలో ఎక్కువ వేడి తరంగాలు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో పాటు రానున్న మూడు రోజుల్లో దేశ రాజధాని ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంటుందని ఐఎండీ పేర్కొంది.

# ఏ పార్టీకి ఓటు వేయాలో మీ ఇష్టం ఓటు మాత్రం ఖచ్చితంగా వేయండి

**ప్రజాస్వామ్య బలోపేతానికి పార్టీలు కృషి చేయాలి**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచన**

న్యూఢిల్లీ,ఏప్రిల్ 23(ప్రజామంటలు):

ఏ పార్టీకి ఓటు వేయాలనుకుంటే ఆ పార్టీకి ఓటు వేయండి...కానీ ప్రజలంతా ఓటింగ్‌లో తప్పకుండా పాల్గొనండి అంటూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కోరారు. ఓటు అన్నది మన హక్కు అని, అది ప్రజాస్వామ్యాన్ని నిలుపుతుందని అన్నారు. అన్ని రాజకీయపార్టీలు ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ఓటర్లు తమ ఓటర్ స్లిప్ వేరిఫై చేసుకోవాలని, ఓటు ఉందా లేదా అన్ని సిరచూసుకోవాలన్నారు. వెంకయ్యనాయుడు నివాసంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మవిభూషణ్ స్వీకరించిన వెంకయ్య నాయుడును ఢిల్లీలోని తెలుగు సంఘాలు, ప్రముఖులు, జర్నలిస్టులు అభినందించారు. అనంతరం వెంకయ్య మాట్లాడుతూ... తాను చేసిన సేవలను గుర్తించి కేంద్రం పద్మ విభూషణ్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉపరాష్ట్రపతిగా పనిచేసిన తరువాత మళ్ళీ రాజకీయాల్లోకి రావడం మంచిది కాదని భవించా.. అందుకే రాలేదని తెలిపారు. ఇకపై ప్రజలతో ఉంటా అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను, ఇతర అంశాలను నిన్న కూడా ప్రధానితో చర్చించినట్లు చెప్పారు. ఇకపై పార్టీ రాజకీయాల్లోకి వెళ్ళనని తేల్చిచెప్పేశారు. సాధారణ రాజకీయాల గురించి స్పందిస్తూ ఉంటానని తెలిపారు. వచ్చే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్నారు. కళాశాలలు, యూనివర్సిటీలు, ఐఐఎం అనేక సంస్థల కార్యక్రమాల్లో పాల్గొంటానన్నారు. ప్రజా జీవితంలో ప్రతిఒక్కరు యాక్టివ్ గా ఉండాలని.. ఎవరి పని వారు సక్రమంగా చేయడమే దేశ భక్తి అని చెప్పుకొచ్చారు. నేతలు పార్టీలు మారడం ట్రెండ్‌గా మారిందని.. ఇది డిస్టర్బింగ్ ట్రెండ్ అని వ్యాఖ్యలు చేశారు. పదవికి రాజీనామా చేసి ఏ పార్టీలో అయినా చేరొచ్చన్నారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీలు మారి నేతలను విమర్శించడం సరికాదన్నారు. యాంటీ డిఫెక్షన్ లా ను బలోపేతం చేయాలని తెలిపారు. రాజకీయపార్టీలు ఏం చేయగలుగుతారో అవే మేనిఫెస్టోలో హామీలుగా ఇవ్వాలని సూచించారు. చెట్లకు డబ్బులు కాయవనేది వాస్తవమన్నారు. తాను ఉచితాలకు వ్యతిరేకమన్నారు. విద్య, ఆరోగ్యం ఉచితంగా ఇవ్వాలని.. ప్రజలు కూడా ఉచితాలను ప్రశ్నించాలని అన్నారు. అసభ్యంగా మాట్లాడేవారు, అవినీతి పరులను ప్రజలు తిరస్కరించాలని కోరారు. పార్టీకి నేనిచ్చే స్థానం నా జీవితంలో మారదు. ఆర్టికల్ 370 రద్దు నేను రాజ్యసభ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఆమోదం పొందడం జీవితంలో గొప్ప అంశం. లోక్‌సభలో మెజారిటీ ఉన్నా మొదట రాజ్యసభలో ప్రవేశపెట్టారు. సభను వాయిదా వేయకుండా నడిపించా. శాంతియుతంగా చర్చల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఆర్టికల్ 370 రద్దు బిల్లు ఆమోదం పొందింది. రాజకీయ పార్టీలు వారి సభ్యులను పార్లమెంట్ ప్రొసీడింగ్స్ సరిగా జరిగేలా ట్రెయిన్ చెయ్యాలి. దేశం రోజు రోజుకు ముందుకు వెళ్తుంది. ప్రపంచం భారత్ వైపు చూస్తోంది. శత్రు దేశాలు భారత్‌ను చూసి ఓర్చుకోలేక పోతున్నాయి.

# హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం

**కాలి బూడిదైన 16 కార్లు**

హైదరాబాద్,ఏప్రిల్ 23 (ప్రజామంటలు):

వేసవి కాలం వచ్చిందంటే చాలు.. అగ్ని ప్రమాదాల సంఖ్య భారీగా పెరుగుతుంది. మండే భానుడు.. అగ్ని దేవుడిని ఆకర్షిస్తాడేమో తెలియదు కానీ వేసవిలో మాత్రం అగ్ని ప్రమాదాల సంఖ్య భారీగా ఉంటుంది. కొన్ని సార్లు వీటి వల్ల ప్రాణనష్టం సంభవిస్తే.. చాలా సందర్భాల్లో మాత్రం ఊహించని రీతిలో ఆస్తి నష్టం వాటిల్లుతుంది. కోట్ల రూపాయల విలువైన సొత్తు అగ్నికి ఆహుతై.. బూడిద మిగులుతుంది. ఇక తాజాగా భాగ్యనగరంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన వల్ల లక్షల రూపాయల నష్టం వాటిల్లింది. ఎందుకంటే ప్రమాదంలో 16 కార్లు బూడిదయ్యాయి. దాంతో భారీ ఆస్తి నష్టం ఏర్పడింది. ప్రమాదం వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్ని రోజులుగా వరుస అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటూ.. భాగ్యనగర వాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వేసవి ప్రారంభం అయిన దగ్గర నుంచి నగరంలో నిత్యం ఎక్కడో ఓ చోట అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదాలను నివారించడానికి ఎన్ని చర్యలు చేపట్టినా.. ముంద జాగ్రత్తలు పాటించినా సరే.. అగ్ని ప్రమాదాలు మాత్రం ఆగటం లేదు. ఇక తాజాగా.. హైదరాబాద్ యూసఫ్‌గూడలో మంగళవారం తెల్లవారుఝామున భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సెకండ్ హ్యాండ్ కార్లు విక్రయించే 'నాని కార్స్' గ్యారేజీలో ఈ అగ్ని ప్రమాదం వెలుగు చూసింది. ఘటన చోటు చేసుకున్న గ్యారేజీలో మ్తొత్తం 20 కార్లు ఉండగా.. వాటిల్లో 16 కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. దాంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిసింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటల్ని అదుపులోకి తీసుకొచ్చారు. కార్ గ్యారేజీ పక్కనే పక్కనే నివాస భవనాలు ఉండటంతో.. మంటలు అటు వ్యాపించి.. వాటికి అంటుకోకుండా నివారణ చర్యలు తీసుకున్నారు. 20 కార్లలో 16 కార్లు కాలి బూడిదవ్వగా.. మరో నాలుగు కార్లకు నిప్పంటుకోకుండా అగ్ని మాపక సిబ్బంది చర్యలు తీసుకున్నారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగినట్లు అగ్ని మాపకశాఖ అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ప్రాణ నష్టం వాటిల్లలేదని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను ఆరా తీసే పనిలో ఉన్నారు. ఇక కొన్ని రోజుల క్రితం నాగర్ కర్నూలు జిల్లాలోనూ భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. జిల్లా కేంద్రంలోని శ్రీపురం చౌరస్తాలో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఫుట్‌పాత్ పక్కనే ఉండే 5 దుకాణాలు అగ్ని ఆహుతయ్యాయి. రాత్రి సమయంలో ప్రమాదం జరగటంతో ఎలాంటి ప్రాణ నష్టం చోటు చేసుకోలేదు. భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు షాపు యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎవరెస్ట్, ఎండీహెచ్ మసాలాలపై విదేశాల్లో నిషేధం

**మసాలాలపై రిపోర్టు కోరిన కేంద్రం**

న్యూఢిల్లీ,ఏప్రిల్23(ప్రజామంటలు):

ఎవరెస్ట్, ఎండీహెచ్ మసాలాలపై విదేశాల్లో నిషేధం కొనసాగుతోంది. అంతేకాకుండా వాటి ఉత్పత్తులను తిరిగి ఇండియాకు పంపేయాలని ప్రభుత్వాలు ఆదేశించాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తం అయింది. నిషేధం వెనుక ఉన్న వివరాలను అందజేయాలని కేంద్ర వాణిజ్య శాఖ సింగపూర్, హాంకాంగ్ ఎంబసీలను కోరింది. ఇటీవల ఎవరెస్ట్ మసాలాలో పురుగుల మందు అవశేషాలు ఉన్నట్లుగా సింగపూర్ ప్రభుత్వం గుర్తించింది. దీంతో వాటి ఉత్పత్తులను తిరిగి ఇండియాకు పంపేయాలని ఆదేశించింది. అనంతరం ఎండీహెచ్ సాంబార్ మసాలాలో కూడా కేన్సర్ కారకాలు ఉన్నట్లుగా తేలింది. దీంతో ఎండీహెచ్ మసాలాపై హాంకాంగ్ ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో ఈ రెండు ఉత్పత్తులపై భారత ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇప్పటికే వీటి ఉత్పత్తులపై వివరాలు సేకరించింది. తాజాగా ఆ రెండు దేశాల నుంచి కూడా వివరాలు సేకరించే పనిలో పడింది. ఈ రెండింటిలో తేలిన అవశేషాలకు సంబంధించి వివరణాత్మక నివేదికను పంపాలని భారత రాయబార కార్యాలయాలను కేంద్ర వాణిజ్య శాఖ ఆదేశించింది. దీంతో సింగపూర్, హాంకాంగ్ ఆహార భద్రతా నియంత్రణ సంస్థల నుంచి భారత ఎంబసీ వివరాలు సేకరిస్తోంది. ప్రపంచంలోనే ఎవరెస్ట్, ఎండీహెచ్ మసాలాలకు మంచి ఉత్పత్తులు ఉన్నాయి. ఇండియా నుంచి ఎక్కువగా ఈ మసాలాలు ఎగుమతి అవుతుంటాయి. అయితే ఇటీవల జరిగిన మెడికల్ టెస్టుల్లో మసాలాల్లో పరిమితులకు మించి 'ఇథిలీన్ ఆక్సైడ్' అనే క్రిమిసంహారకాలు ఉన్నట్లుగా ప్రభుత్వాలు గుర్తించాయి. దీంతో ఈ రెండు ఉత్పత్తులను ఆయా దేశాలు నిషేధం విధించాయి. ఇదిలా ఉంటే ఇప్పటికే ఆయా కంపెనీల నుంచి వివరాలు కోరినట్లు కేంద్ర వాణిజ్య శాఖ అధికారి తెలిపారు. ఈ మసాలాలపై నిషేధం వెనుక ఉన్న మూల కారణాలపై దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లుగా పేర్కొన్నారు. రిపోర్టులు అందగానే ఎగుమతిదారులతో చర్చిస్తామని చెప్పారు. సింగపూర్ మరియు హాంకాంగ్‌లోని రాయబార కార్యాలయాల నుంచి వివరాలు కోరినట్లు అధికారి తెలిపారు. మసాలా రవాణాలో ఇథిలీన్ ఆక్సైడ్‌ను తప్పనిసరిగా పరీక్షించే అంశంపై చర్చించడానికి పరిశ్రమలతో సంప్రదింపులు జరగనున్నాయని మంత్రిత్వ శాఖ అధికారి పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఎవరెస్ట్, ఎండీహెచ్ సాంబార్ మసాలాలను కొనుగోలు చేయొద్దని ఇప్పటికే సింగపూర్, హాంకాంగ్ ప్రజలకు ప్రభుత్వాలు విజ్ఞప్తి చేశాయి. అంతేకాకుండా వ్యాపారులు కూడా వాటిని విక్రయించొద్దని కూడా ఆదేశించాయి. ఆ ఉత్పత్తులను ఇండియాకు తిరిగి పంపేయాలని కూడా ఫుడ్ ఏజెన్సీలకు సూచించాయి.

# మరో రెండేళ్లలో ఇండియాలో బుల్లెట్ ట్రైన్

**రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి**

న్యూఢిల్లీ,ఏప్రిల్ 23(ప్రజామంటలు):

సార్వత్రిక ఎన్నికల వేళ బుల్లెట్ ట్రైన్‌పై రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కొత్త కబురు చెప్పారు. మరో రెండేళ్లలో ఇండియాలో బుల్లెట్ ట్రైన్ పరుగులు పెట్టబోతుందని వెల్లడించారు. ఓ మీడియా సంస్థతో ఆయన మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. అహ్మదాబాద్-ముంబై మార్గంలో బుల్లెట్ రైళ్ల పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. మొదటి విభాగాన్ని 2026లో ప్రారంభించాలనే లక్ష్యంతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.భారత్‌లో ప్రారంభం కాబోయే బుల్లెట్ రైలు కోసం వివిధ స్టేషన్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. తొలి దశను రెండేళ్ల ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అహ్మదాబాద్-ముంబై మార్గంలో పనులు చాలా స్పీడ్‌గా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి చెప్పారు. ఇప్పటికే 290 కిలోమీటర్లకు పైగా పనులు పూర్తయ్యాయన్నారు. ఎనిమిది నదులపై వంతెనలు నిర్మించినట్లు చెప్పారు. 12 స్టేషన్లలో పనులు కొనసాగుతున్నాయని%ె% స్టేషన్లు కూడా బుల్లెట్ ట్రైన్‌కు తగినట్టుగానే నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ పనులు దాదాపు చివరి దశకు వస్తున్నాయని తెలియజేశారు.బుల్లెట్ రైలు చాలా క్లిష్టమైన ప్రాజెక్ట్ అని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పనులు 2017లో ప్రారంభమయ్యాయన్నారు. డిజైన్‌ను పూర్తి చేయడానికి దాదాపు రెండున్నర సంవత్సరాలు పట్టిందని తెలిపారు. ట్రైన్ వేగం చాలా బలంగా ఉంటుంది కాబట్టి అందుకు తగినట్టుగా డిజైన్ రూపకల్పన చేసినట్లుగా చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రతిదీ చాలా జాగ్రత్తగా పరిశీలించి.. పనులు పనులకు శ్రీకారం చుట్టినట్లుగా వివరించారు. కోవిడ్ కారణంగా కొంత ఎదురుదెబ్బ తగలిందని.. అందుకే పనుల విషయంలో కొంత జాప్యం జరిగినట్లుగా తెలిపారు. ఇక మహారాష్ట్రలో ఉద్ధవ్ థాకరే ప్రభుత్వం అనుమతి ఇవ్వడానికి నిరాకరించిందని.. దీంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అయిందని ఆరోపించారు. కానీ ఇప్పుడు మాత్రం పనులు చాలా బాగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. బుల్లెట్ రైలు కారిడార్‌లో 21 కిలోమీటర్ల పొడవైన సొరంగం ఉందన్నారు. ఇందులో 7 కిలోమీటర్ల సముద్రగర్భం ఉంటుందని.. సొరంగం యొక్క లోతైన స్థానం 56 మీటర్లు అని తెలిపారు. సొరంగం లోపల బుల్లెట్ రైళ్లు గంటకు 300-320 కి.మీ వేగంతో నడుస్తాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ హయాంలో "హనుమాన్ చాలీసా" విన్నా నేరమే

**మత విశ్వాసాలను అనుసరించడం కూడా కష్టంగా ఉండేది**

**కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్రమోడీ విమర్శలు**

టోంక్, ఏప్రిల్ 23(ప్రజామంటలు):

కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్రమోడీ విమర్శల దాడిని పెంచారు. రాజస్థాన్ టోంక్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఒకరు తమ మత విశ్వాసాలను అనుసరించడం కూడా కష్టంగా ఉండేదని అన్నారు. ఆ పార్టీ హయాంలో హనుమాన్ చాలీసా వినడం కూడా నేరమే అని ఆరోపించారు. దేశం మొత్తం హనుమాన్ జయంతి జరుపుకుంటున్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల రాజస్థాన్ బన్స్వారా ర్యాలీలో 'సంపదని పంచడం'పై తాను చేసిన వ్యాఖ్యల్ని ప్రధాని మోడీ మరోసారి ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్, ఇండియా కూటమికి కోపం తెప్పించాయని, వారు ప్రతీచోట నరేంద్రమోడీని విమర్శించడం ప్రారంభించారని అన్నారు. బెంగళూర్‌లో ఇటీవల ఓ షాప్ కీపర్ హనుమాన్ చాలీసా వింటున్న క్రమంలో మరో వర్గానికి చెందిన యువకులు తీవ్రంగా కొట్టారు. దీనిని ప్రస్తావిస్తూ ప్రధాని మాట్లాడారు. " ఒక పేదవాడు తన చిన్న దుకాణంలో హనుమాన్ చాలీసా వింటూ కూర్చున్నాడు. అతడిని రక్తం కారేలా కొట్టారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడుపుతోంది." అని అన్నారు. "అయోధ్య రామ మందిర ఆహ్వానాన్ని తిరస్కరించారు కాబట్టి, వారి సహాయకులు, అనుచరులు హనుమాన్ చాలీసా వింటున్న ప్రజల్ని సులభం కొట్టవచ్చు." అని చెప్పారు. మీ సంపదను లాక్కుని ఎంపికైన వ్యక్తులకు పంచేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతుందనే సత్యం దేశం ముందుందని చెప్పారు. "రెండు మూడు రోజుల క్రితం, నేను కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలరు, బుజ్జగింపు రాజకీయాలను బయటపెట్టాను. ఇది కాంగ్రెస్, ఇండియా కూటమిని కోపం తెప్పించింది. వారు ప్రతీ చోట ప్రధాని మోడీని దుర్వినియోగం చేయడం ప్రాంరభించారు. నిజాలకు కాంగ్రెస్ ఎందుకు భయపడుతోంది..?" అని ప్రధాని మోడీ అన్నారు. తాను చేసిన 90 సెకన్ల ప్రచారం కాంగ్రెస్‌లో భయనాన్ని పెంచిందని అన్నారు. మీ ఆస్తుల్ని లాక్కుని ప్రత్యేక వ్యక్తులకు పంచడానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తుందనే సత్యాన్ని చెప్పానని అన్నారు. చివకు వారు మన తల్లులు, సోదరీమణుల బంగారాన్ని, మంగళసూత్రాలను కూడా వదిలిపెట్టబోరని నిన్న అన్నారు. ప్రజల సంపదపై సర్వే చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో రాసి ఉందని, సంపదపై ఎక్స్‌రే చేస్తామని కాంగ్రెస్ నాయకుడు ఒక ప్రసంగంలో చెప్పారని, మోడీ రహస్యాన్ని బయటపెట్టడానే మీ రహస్య ఎజెండా బయటపడిందని మీరు భయపడుతున్నారని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఒకరి విశ్వాసాన్ని అనుసరించడం కష్టమని ప్రధాని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో హనుమాన్ చాలీసా వినడం కూడా నేరంగా మారిందని ఆయన అన్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే మన సైనికులకు వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమలు జరిగేది కాదని నరేంద్ర మోడీ అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే దేశంలో ఎక్కడో ఒక చోట బాంబు పేలుళ్లు జరిగేవన్నారు. రాజస్థాన్ లో వరుస పేలుళ్ల నిందితులను కాంగ్రెస్ కాపాడి పాపానికి పాల్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే అవినీతికి కొత్త మార్గాలను అన్వేషిస్తుంది.. కాంగ్రెస్ హయాంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలు రాజస్థాన్ నెంబర్-1 స్థానంలో ఉందని ఎద్దేవా చేశారు. అలాగే, తనకు దేశ ప్రజలందరి ప్రేమ, ఆశీస్సులు, ఉత్సాహం లభించాయని ప్రధాని మోడీ చెప్పారు. ఈ రోజు హనుమాన్ జయంతి శుభ సందర్భంగా.. ప్రతి ఒక్కరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని నరేంద్ర మోడీ వెల్లడించారు.కాగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళితులు, వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను విచ్ఛిన్నం చేసి వారి ప్రత్యేక ఓటుకు ప్రత్యేక రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుకున్నారని ప్రధాని మోడీ తెలిపారు. అయితే, రాజ్యాంగం దానికి పూర్తిగా వ్యతిరేకం అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులకు బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ హక్కును మత ప్రాతిపదికన ముస్లింలకు ఇవ్వాలని ఇండియా కూటమి కోరుతుంది.. కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలకు.. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులకు రిజర్వేషన్లు రద్దు చేయడం గానీ, మతం ఆధారంగా విభజించడం గానీ కుదరదు అని ప్రధాని మోడీ తెలిపారు.

# ధాన్యానికి పెరుగుతున్న డిమాండ్

**ధాన్యం సేకరణకు పక్కా ప్రణాళిక**

నిజామాబాద్,ఏప్రిల్23 (ప్రజామంటలు):

ఈసారి దేశీయంగా ధాన్యానికి మంచి డిమాండ్ ఉందని భావిస్తున్నారు. దీనికితోడు జిల్లాలో సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. మరోవైపు ధాన్యం సేకరణకు ఇప్పటినుంచే పక్కాగా కార్యాచరణ చేస్తున్నారు. గత యేడాదితో పోలిస్తే జిల్లాలో ఈసారి పెద్దఎత్తున దిగుబడులు వస్తాయన్నారు. సాధారణ సాగుకు మించి వరిసాగును రైతులు చేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే ఆయా శాఖల అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు స్పష్టమైన ఆదేశాలు వెళ్ళాయి. రైతులు నష్టపోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గతంలోనే సిఎం రేవంత్ ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు జిల్లాలో ధాన్యం సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు వరికోతలు మొదలుపెట్టడంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేం దుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో సన్న రకం, దొడ్డురకం ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నారు. సాగుచేసిన సన్న రకం ధాన్యాన్ని రైతులు ఎక్కువగా ప్రైవేట్‌కే అమ్ముకు నేందుకు మొగ్గుచూపుతుండగా దొడ్డురకం ధాన్యాన్ని మాత్రం కొనుగోలు కేంద్రాల్లో కొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. బోధన్ డివిజన్‌తో పాటు ఆర్మూర్ డివిజన్‌లోని కొన్ని మండలాల్లో సన్నరకాలను రైతులు బయటనే అమ్మే అవకాశం ఉంది. ధాన్యం తరలింపుకోసం జిల్లా వ్యాప్తంగా వాహనాలను అందుబాటులో ఉంచేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com